నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 26 అక్టోబర్ 2025 14 పేజీలు
సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి


# పెన్షనర్ల బెనిఫిట్స్ కోసం ఏడాదిన్నరవుతున్నా
# ఎదురుచూపులే!






- గతేడాది ఏప్రిల్ నుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు జిల్లాలో 672 మంది
- ఒక్కొక్కరికి రావల్సిన మొత్తం సుమారు 80 లక్షలు

సూర్య జగిత్యాల ప్రతినిధి

ఉద్యోగం నుంచి రిటైర్ అయ్యాక మలిసంధ్యలో పెన్షన్ అందుకుంటూ ప్రశాంతమైన జీవితం గడుపాలని కోరుకునే విశ్రాంత ఉద్యోగులు పోరుబాట పట్టాల్సిన పరిస్థితి నెలకొంది. జగిత్యాల జిల్లా లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పెన్షనరీ ప్రయోజనాలు ఏడాదిన్నర దాటినా ఇవ్వక పోవడంతో తీవ్ర ఆవేదనలో ఉన్నారు. పెన్షనరీ బెనిఫిట్స్ అందక వైద్యానికి డబ్బుల్లేక ప్రాణాపాయ స్థితిలో పలువురు కొట్టుమిట్టాడుతున్నారు. ఇంట్లో ఎదిగిన బిడ్డ పెళ్లి చేయలేక నరకయాతన పడుతున్నారు. 2లో

## ఎస్.ఐ.ఆర్. జాబితా
# పకడ్బందిగా తయారు చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- జిల్లా కలెక్టర్లతో సీఈఓ వీడియో కాన్ఫరెన్స్ 2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి







## నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి
- కొనుగోళ్లు,తేమ శాతం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలి
- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్

సూర్య సిరిసిల్ల టౌన్ 2లో



## ప్రజల ప్రాణాలతో
# చెలగాటమాడుతున్న వైద్యులు !

- ఒకే రోజు 20 ఆపరేషన్లు.. మరి నెలకి ఎంత ?
- ఒకరికి పేరు, వందమందికి ముప్పు!
- వేములవాడ హాస్పిటల్‌లో రికార్డుల కోసం పరుగులు
- ఆసుపత్రి కాదు... ప్రయోగ-శాలలా మారిన వేములవాడ హాస్పిటల్

సూర్య,వేములవాడ



వేములవాడ ఏరియా హాస్పిటల్‌లో వైద్యులు నిర్వహిస్తున్న విధానాలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన ప్రభుత్వ వైద్యులు, ఇప్పుడు "పేరు కోసం ప్రాణాలతో ఆడుకుంటున్నారు" అని స్థానికులు మండిపడుతున్నారు. వైద్యులు పెద్దల మెప్పు కోసం, రికార్డులు సృష్టించాలనే ఉద్దేశంతో, రోగుల భద్రతను పక్కనపెడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సమాచారం ప్రకారం, ఒక్క రోజులోనే ఆసుపత్రిలో 4 నార్మల్ డెలివరీలు, 9 సిజేరియన్ ఆపరేషన్లు, 4 కంటి శస్త్రచికిత్సలు, 2 జనరల్ సర్జరీలు, 1 ఆర్థోపెడిక్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలుస్తోంది.మొత్తం 20 ఆపరేషన్లు ఒకే రోజులో జరగడం వైద్య నిబంధనలకు వీరుద్దంగా (మిగతా 2లో)

# పెన్షనర్ల బెనిఫిట్స్ కోసం ఏడాదిన్నరవుతున్నా ఎదురుచూపులే!

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఉద్యోగ విరమణ పొందాక జీవిత కాలం దాచుకున్న డబ్బు వస్తుందనుకొని తెలిసిన వాళ్ల నుంచి బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న వారు దానికి వడ్డీ, ఈఎంఐలు కట్టలేక తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవలందించి, రిటైర్మెంట్ తర్వాత వచ్చే బెనిఫిట్స్ కోసం కార్యాలయాల చుట్టు తిరిగితే పనికావడంలేదు. ఇటీవల ఒక రిటైర్డ్ పోలీసు అధికారి ఏడాది దాటినా రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాకపోవడంతో ఆందోళనతో గుండెపోటుతో మరణించారు. నల్లగొండ జిల్లాలో తనకు రావాల్సిన బెనిఫిట్స్ అందకపోవడంతో మనో వేదనతో ఓ విశ్రాంత ఉపాధ్యాయుడు ఇంటినుంచి ఎక్కడికో వెళ్లిపోయారు. ఆయన ఎక్కడున్నాడో ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కొండయ్య అనే మరో ఉపాధ్యాయుడు 'ప్రాణాపాయ స్థితిలో ఉన్నాను. ఎప్పుడు చనిపోతానో తెలియదు. ఆరోగ్యం విషమించింది. కడసారైనా తన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చూసే భాగ్యం కలిగించం దని ప్రభుత్వానికి మొర పెట్టుకొని ఇటీవల చనిపోయిన ఘటన అందరినీ కలిచివేసిందని, నగదు రహిత వైద్యం కూడా అందక పోవడంతో ఆరోగ్య రక్షణ సవాల్ గా మారుతోందని, నవంబర్ 16 లోగా చెల్లింపులు చేయకపోతే నవంబర్ 17న ఇందిరా పార్క్ వద్ద కుటుంబ సభ్యులుతో మహా ధర్నా నిర్వహిస్తామని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

ముప్పయి ఏళ్ల పాటు ప్రజలకు సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ తర్వాత రావాల్సిన బెనిఫిట్స్ రాక, తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కనీసం వైద్యానికి డబ్బులు అందక అనారోగ్యం పాలవుతున్నారు. కేసీఆర్ పెంచిన ఉద్యోగ విరమణ వయసు వల్ల నిలిచిపోయిన రిటైర్మెంట్లు 2024 మార్చి 31తో ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా దాదాపు వెయ్యి మంది వరకు ఉద్యోగ విరమణ పొందుతూ వస్తున్నారు.రాష్టంలో ఇప్పటివరకు 8,672 మంది రిటైరయ్యారు. జగిత్యాల జిల్లాలో 672 మంది పదవీ విరమణ పొంది ఏడాదిన్నర అవుతున్నా బెనిఫిట్స్ మాత్రం అందడంలేదు. వీరందరికీ గ్రాట్యూటీ, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్మెంట్, టీజీఎల్ఐ, కమ్యూటేషన్, జీఐఎస్ లాంటి బెనిఫిట్స్ కింద దాదాపు రూ. 10 వేల కోట్ల నుంచి రూ.13 వేల కోట్లు వరకు ప్రభుత్వం విడుదలచేయాల్సి ఉంది. సాధారణంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగు లు పనిచేసిన కాలంలో జమ చేసుకున్న జీపీఎఫ్‌తో పాటు, ఇతర ప్రయోజనాలు అన్నింటినీ కలిపి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ప్రభుత్వం ఉద్యోగ విరమణ చేసిన నెలలోగానే అందజేయాల్సి ఉంది. కానీ ప్రభుత్వం ఏడాదిన్నార గడుస్తున్నా పెన్షనర్లకు ఆ సొమ్మును ఇవ్వడంలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ఉద్యోగుల రిటైర్డ్‌మెంట్ వయసును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచింది. ఆర్థిక భారంతో రిటైర్డ్‌మెం ట్ బెనిఫిట్స్ ఇవ్వలేకనే అప్పట్లో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచింది. దాంతో 2024 మార్చి 31 వరకు ఉద్యోగుల రిటైర్డ్‌మెంట్లే లేవు. ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యాయి. 2024లోనే 7,995 మంది రిటైరయ్యారు.ఈ ఏడాది 9,630మంది అవుతారు, 2026లో 9,719 మంది, 2027లో 9,443 మంది, 2028లో 7,213 మంది పదవీ విరమణ చేయనున్నారు. 2024 ఏప్రిల్ నుంచి రిటైర్ అవుతున్నవారికి ప్రభుత్వం సొమ్ములు చెల్లించడం లేదు. ఉద్యోగుల క్యాడర్ ను బట్టి ఇలా ఒక్కో ఉద్యోగికి కనీసం రూ.30 లక్షలు, అత్యధికంగా రూ.80 లక్షలు రావల్సి ఉంది.ఇందులో జీపీఎఫ్ కింద ఒక్కో ఉద్యోగికి దాదాపు రూ. 10 నుంచి రూ.12 లక్షలు, గ్రాట్యూటీ కింద రూ.16 లక్షల వరకు, లీవ్ ఇన్‌క్యాష్‌మెంట్ కింద రూ. 3 నుంచి 5 లక్షలు, కమ్యూటేషన్ కింద రూ.7 లక్షల నుంచి రూ. 15 లక్షలు, టీజీఎల్ఐ కింద రూ.5లక్షల వరకు, జీఐఎస్ కింద రూ.20 వేల వరకు బెనిఫిట్స్ రావాల్సి ఉంది. ఉద్యోగుల జేఏసీ ప్రభుత్వంతో గతంలో జరిపిన చర్చల నేపథ్యంలో.టీ ఉద్యోగుల జేఏ సి.రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ కృషితో మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్ డబ్బులు గత నెలలో కొంత మొత్తంలో మంజూరు చేయించారని టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు.బిల్లులు అందక కొంత మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నారు. దీనిపై విచారిస్తున్న హైకోర్టు నాలుగు , ఆరు వారాలు గడువులోగా ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన సందర్భాలున్నాయి. బెన్‌ఫిట్స్ ఇవ్వాలని కోర్టు ఆదేశాలిస్తున్నా, కొందరు అధికారులు చెల్లించక నెలల తరబడి జాప్యం చేస్తున్నారు.ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న మెడికల్ రియంబర్స్ మెంట్ బిల్లులు మంజూరు కావడం లేదు. నగదు రహిత వైద్య సేవలు అందించడం లేదు. విసిగివేసారిన పెన్షనర్లు జేఏసి ఆధ్వర్యంలో నవంబర్ 17న హైదరాబాద్ లో కుటుంబ సభ్యులుతో ధర్నాకు సిద్ధమవుతున్నారు.

# నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తేమ శాతం ఆధారంగా,నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని,వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి,రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు.శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూర్ లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె క్షేత్ర స్థాయిలో సందర్శించారు.కేంద్రంలో రైతుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.17 శాతం తేమ రాగానే ఆలస్యం చేయకుండా కొనుగోళ్ళు ప్రారంభించాలని,వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా అవసరమైన



టార్పాలిన్లు ఏర్పాటుచేసి క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను తప్పకుండా సందర్శించి రైతుల సందేహాలను నివృత్తి చేస్తు అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్రంలోని రిజిస్టర్ లను పరిశీలించి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని,ట్యాబ్ ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,అధికారులు ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తే ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని పేర్కొన్నారు. గ్రేడ్-ఏ రకానికి రూ.2,389,కామన్ రకానికి రూ.2,369 ధర ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు.సన్న రకం ధాన్యం క్వింటాలుకు అదనంగా బోనస్ రూ.500 ప్రభుత్వం అందిస్తుంద ని,ఆర్డీఓలు,తహశీల్దార్లు తప్పనిసరిగా తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలని ఆదేశించారు.క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సందర్శనలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు,పౌరసరఫరా ల శాఖ అధికారి చంద్రప్రకాష్,తహశీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా,మెప్మా ఏఓ మీర్జా ఫసాహత్ అలీ బేగ్,తదితరులు పాల్గొన్నారు.

# శంకరపట్నంలో సబ్ కోర్ట్ ఏర్పాటుకు భవన పరిశీలన

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలో సబ్ కోర్ట్ ఏర్పాటు కోసం శనివారం క్షేత్రస్థాయిలో భవనాలను పరిశీలించారు. హుజురాబాద్ సబ్ కోర్ట్ సూపరింటెండెంట్ గోపినాథ్, న్యాయవాదులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు కేశవపట్నం గ్రామంలో తహశీల్దార్, ఎంపిడివో, ఈజీఎస్ కార్యాలయాల సమీపంలో ఉన్న భవనం, బిసి బాలికల వసతి గృహం, ఖాళీ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ గోపినాథ్ మాట్లాడుతూ... పరిశీలనలో పొందిన ప్రతి సమాచారాన్ని నివేదికలుగా తయారు చేసి న్యాయ శాఖ, హైకోర్టు న్యాయమూర్తులకు అంద జేయడం జరుగుతుందని తెలిపారు. సబ్ కోర్ట్ ఏర్పాటుతో ప్రజలకు న్యాయ సేవలు మరింత దగ్గరగా అందుతాయని, న్యాయ వాదులు, స్థానికులు ఈ ప్రయత్నంలో సక్రియంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కేశవ పట్నం మాజీ సర్పంచ్ బండారి స్వప్న తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంగోని బసవయ్య గౌడ్, న్యాయవాదులు బొంగోని హరీష్ గౌడ్, కొరిమి



నరసింహస్వామి, కనకం దేవయ్య, ఎండి. షబానా, బక్కి అనిల్, ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షారూ క్, ఇస్సాముద్దీన్, బిసి సంఘం మండల అధ్యక్షులు బొంగోని అభిలాష్ గౌడ్, బుచ్చయ్య గౌడ్, ఇతర రాజకీయ నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యులు!

**(మొదటి పేజి తరువాయి)**

ఉన్నాయి. "ఒకే రోజు 9 సిజేరియన్ ఆపరేషన్లు చేయడానికి అవసరమైన 9 ఇన్‌స్ట్రుమెంట్ సెట్స్ ఆసుపత్రిలో ఉన్నాయా? లేక వాటిని కడిగి మళ్లీ వాడారా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ (%ఖ్రూనూ%) ప్రకారం ప్రతి ఆపరేషన్ తర్వాత %టూ% టేబుల్, ట్రాలీ, గోడలు, నేలలను 1% సోడియం హైపోక్లోరైట్ సొల్యూషన్‌తో శుభ్రం చేయడం, వాడిన ఇన్‌స్ట్రుమెంట్లను స్టెరిలైజేషన్ విభాగానికి పంపించడం తప్పనిసరి. ఆపరేషన్‌కు ముందు ఫ్యుమిగేషన్, ఎయిర్ శాంపిల్ టెస్టులు, స్టెరిలైజేషన్ చేయాల్సి ఉంటుంది. అయితే, వేములవాడ ఆసుపత్రిలో ఇవన్నీ కేవలం రికార్డుల్లోనే ఉన్నాయా? లేక వాస్తవంగా చేస్తున్నారా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "ఒకరికి పేరు రావడానికే వందమంది ప్రాణాలు ప్రమాదంలో పడకూడదు. ఇన్ఫెక్షన్ వస్తే బాధ్యత ఎవరిది?" అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఇలాంటి నిర్లక్ష్య వైద్యు పద్ధతులు పునరావృతం కాకుండా ఆసుపత్రుల పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని, వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. "ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన వైద్యులు ఇప్పుడు రికార్డులు సృష్టించడంలో బిజీ అయ్యారు. పేరు కోసం ప్రాణాలను పణంగా పెట్టే వైద్యుల యుగం మొదలైందా?" అని వేములవాడ ప్రజలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు.

## ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయంలో శనివారం నాగుల చవితి వేడుకలు ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నాగుల చవితిని పురస్కరించుకొని దేవాలయ ఆవరణలో భక్తుల కోసం ఏర్పాట్లు చేశారు. భక్తులు ఉదయం నుండి దేవాలయం కు వచ్చి పుట్టలో పాలు పోసి శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములను వేద పండితులు అందజేశారు.

## రాష్ట్ర స్థాయిలో మెరిసిన రెడ్డిపల్లి ఆక్షిత

**- జాతీయస్థాయి పోటీలకు ఎంపిక...**

**సూర్య, వీణవంక**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రీడాకారిణి వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బబ్బూరి ఆక్షిత రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి




బంగారు పతకం సాధించింది. ఈనెల 23 నుండి 25వ తేదీలలో రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో బాలికల విభాగంలో, 52 కిలోల వెయిట్ కేటగిరీలో ఆక్షిత విజేతగా నిలిచింది. రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకం సాధించిన ఈ క్రీడాకారిణిని తదుపరి జాతీయస్థాయి పోటీలకు అధికారికంగా ఎంపిక చేశారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 26 అక్టోబర్ 2025 3


# పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

**- ఈ నెల 30 న రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బందును విజయవంతం చేయండి**

**- పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్**

**సూర్య గంభీరావుపేట**

ఈనెల 30వ న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ఇంజనీరింగ్, ప్రొపెషనల్, డిగ్రీ, పీజీ, విద్య సంస్థలు యూనివర్సిటీలు బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్ కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కళ్యాణ్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారని మండి పడ్డారు. గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్‌లో ఉందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు బందుకు పిలు పునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి, 1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు.ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యలపై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్‌ను, ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు,యూనివర్సిటీలు బందుకు పిలుపు నివ్వడం జరుగుతుందని, ఈ బందులో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కళ్యాణ్ కుమార్ పిలుపునిచ్చారు.



# ఉస్మానియా పాఠ్య ప్రణాళికా సంఘ సభ్యునిగా డా.పత్తిపాక మోహన్

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్లకు చెందిన కవి,రచయిత,బాల సాహితీ వేత్త, కేంద్ర సాహిత్య అకాడమి బాల సాహిత్య పురస్కార గ్రహీత డా.పత్తిపాక మోహన్ కు మరో గౌరవం లభించింది.2025-2027 సంవత్సరానికి పత్తిపాక మోహన్ ను ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు పాఠ్య ప్రణాళికా సంఘం సభ్యునిగా నియమిస్తూ ఉస్మానియా విశ్వ విద్యాలయం రిజిస్ట్రారు ప్రకటన విడుదల చేశారు.రెండు సంవత్సరాల పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ,పాఠ్య ప్రణాళికా సంఘం సభ్యులుగా డా.పత్తిపాక మోహన్ సేవలు అందిస్తారు.గతంలో 1997 నుండి దశాబ్దకాలం పాటు ఉమ్మడి కరీంనగర్ డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటి సభ్యునిగా,14 సంవత్సరాలు అగ్రహారం డిగ్రీ కళాశాల ప్లానింగ్, డెవలప్‌మెంట్ కమిటి సభ్యునిగా పత్తిపాక సేవలందించారు. గతంలో కేంద్రీయ విద్యాలయ కమిటి సభ్యునిగా, ఢిల్లీలోని ఆంధ్ర ఎడ్యుకేషనల్ సొసైటి విద్యా సంస్థల ఎక్స్ అఫీషియో మెంబర్‌గా, హైదరాబాద్‌లోని ఆంధ్ర మహిళా సభ లిటరసీ హౌజ్ సలహా సంఘ సభ్యునిగా రెండు పర్యాయాలు పనిచేశారు. ప్రస్తుతం కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఆధీనంలోని నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా దక్షిణ ప్రాంత అధికారి,తెలుగు సంపాదకులుగా పనిచేస్తున్న మోహన్ 2024 నుండి డిచ్‌పల్లిలోని తెలంగాణ విశ్వవిద్యాలయం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యునిగా ఉన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం పాఠ్య ప్రణాళికా సంఘం సభ్యుడుగా నియామకం అయ్యారు. "మానసం"అధ్యక్షులు గెంట్యాల భూమేష్,టీవీ నారాయణ,కందేపి రాణి ప్రసాద్, ఆడెపు లక్ష్మణ్ ఎలగొండ రవి,జిందం అశోక్, బూర దేవానందం చిట్నేని కిరన్ కుమార్, అంకారాపు రవి,గణేష్,వంశీ, అనిత,కామరపు శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.



## దివ్యాంగుల పెట్రోల్ బంక్ భేష్

**- ఉపాధి కల్పించడం అభినందనీయం - ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో దివ్యాంగులకు ఉపాధి కల్పించేందుకు పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ కొనియాడారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇన్చార్జి కలెక్టర్‌ను పలువురు దివ్యాంగులు శనివారం కలిసి పుష్పగుచ్చం అందజేశారు.తమకు జిల్లా అధికార ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకులో ఉపాధి లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.పెట్రోల్ బంక్ ఎక్కడ ఉందని ఎంత మందికి ఉపాధి లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

**సూర్య సిరిసిల్ల టౌన్**




ప్రభుత్వ జూనియర్ కళాశాల సిరిసిల్లలో ఘనంగా ఫ్రెషర్స్ డే,మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు.శనివారం రోజున ఫ్రెషర్స్ డేలో భాగంగా విద్యార్థిని,విద్యార్థులు ఆటపాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి వై.శ్రీనివాస్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులు మానసిక దర్యాన్ని,ఆత్మబలాన్ని పెంచుకొని పట్టుదలతో ఆత్మవిశ్వాసంతో అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు.కళాశాల ప్రిన్సిపాల్ విజయ రఘునందన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ కళాశాలలో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాలుగా కోర్సులలో ప్రాధాన్యత ఇస్తున్నారని,ప్రతి ఒక్కరు ప్రభుత్వ కళాశాలలో చేరి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు. ప్రభుత్వ కళాశాలలో చదవడం వలన అనేక ప్రయోజనాలు పొందుతారని తెలిపారు.అనంతరం ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి.శ్రీధర్, కేదారేశ్వర,సామల వివేకానంద,కనకయ్య,చంద్రమౌళి,అరుంధతి, చంద్రశేఖర్, ఆంజనేయులు,విజయ,శ్రీనివాస్, సురేష్,రాజయ్య,శశిధర్, రాజశేఖర్, సుజిత ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.







## అందుబాటులో ఉండాలి... సేవలు అందించాలి...

**- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఖరీఫ్ సీజన్ సందర్భంగా రైతులకు అందుబాటులో ఉంటు సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలోని డిఆర్డిఓ, డిసిఓ,డిసిఎస్ఓ, డిసిఎంఎస్,మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ,మెప్మా తదితర వ్యవసాయ తదితర శాఖల అధికారులతో ఇంచార్జ్ కలెక్టర్ శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వరి,పత్తి, మక్క ఇతర పంటల సాగు దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వివరించారు.ఆయా శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ అన్ని వసతులు కల్పించాలని,రైతులు తమ పంట ఉత్పత్తులకు మద్దతు ధర పొందేలా అవగాహన కల్పించాలని సూచించారు.

## అనారోగ్యంతో అంగన్వాడీ టీచర్ ఆత్మ హత్య

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సనుగులగ్రామానికి చెందిన గొట్టె పరిమళ (36)అనే అంగన్వాడీ టీచర్ అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో శనివారం ఉదయం ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొంది పోలీస్‌ల కథనం ప్రకారం దేవుని తండా గ్రామంలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న పరిమళ గత కొంత కాలంగా అనారోగ్యంతో పలు హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ డబ్బులు ఖర్చు కావడం ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపనికి గురై ఆత్మ హత్య చేసుకొన్నట్లు పోలీస్‌లు తెలిపారు. మృతురాలి భర్త ఆర్టీసీ హయర్ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు మృతురాలికి భర్త నరేష్ ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చందుర్తి ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ధాన్యం వర్షార్పణం

**- అకాల వర్షంతో అన్నదాతలు ఆగం**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలో శనివారం ఉదయం అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి సరిగ్గా చేతి కొచ్చిన ధాన్యం నీటిపాలు కావడంతో అన్నదాతల్లో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతొంది. తడిసిపోయిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు అన్నదాతలు నానా అవస్థలు పడుతున్నారు. ధాన్యం ఆరబెట్ట డానికి కల్లాలు లేక పోవడంతో రోడ్ల పైన ఆరబెట్టిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోతుందని దీంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**- ఆర్ఎంపీ చికిత్స కేంద్రం ఆకస్మిక తనిఖీ**

**- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి రజిత**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఆర్ఎంపీ వైద్యులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖా అధికారి ఎస్. రజిత అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో రాచర్ల గుండారం గ్రామంలో ఆర్ఎంపి చికిత్స కేంద్రమును శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి మూసివేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, ఎలాంటి మందులు, ఇంజక్షన్ లు, గ్లూకోజ్‌లు పెట్టరాదన్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళి ఆర్ఎంపీ చికిత్స చేసిన బాలుడు హిమాన్స్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధినిరోధక టీకా అధికారి డాక్టర్ సంపత్, మహేష్ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# హిమేష్‌ను పరామర్శించిన మంత్రి అడ్లూరి

**- మెరుగైన చికిత్సకు ఆదేశం - ఎంతటి ఖర్చైనా వెనకాడేది లేదు**

**- అత్యవసర చికిత్సల నిమిత్తం ఐదు లక్షల మంజూరు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు హాస్టల్ విద్యార్థి హిమేష్ ను షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం సాయంత్రం పరామర్శించారు. చికిత్స పొందు తున్న హిమేష్‌కు అందుతున్న వైద్య సేవలు గురించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆసుపత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హిమేష్ కు మెరుగైన సేవలు అందించాలని, ఎంతటి ఖర్చైనా భరిస్తామని ఈ సందర్భంగా ఆసుపత్రి యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ పవన్ కుమార్ గోరుకంటికి మంత్రి లక్ష్మణ్ కుమార్




తెలిపారు. ఇదిలా ఉండగా పిడుగుపాటుతో తీవ్ర గాయాల పాలైన హిమేష్‌ను మెరుగైన చికిత్స కోసం మంత్రి ఆదేశంతో సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రికి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. చికిత్స కోసం ఆస్పత్రికి తీసుకువచ్చిన వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం యాజమా న్యానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ 5 లక్షల రూపాయలను మంజూరు చేసిన విషయం తెలిసిందే. జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ పిడుగుపాటు ప్రమాదంలో గాయపడటం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. హిమేష్ కు అండగా ఉంటామని, కలత చెందవద్దని హిమేష్ తల్లిదండ్రులకు మంత్రి లక్ష్మణ్ ధైర్యంచెప్పారు. డిడి అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్, హాస్పిటల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సర్వీసెస్) డాక్టర్ గోపికృష్ణ, హైదరాబాద్ డిడి ప్రవీణ్ రెడ్డి, ఏడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్ తెలిపారు.

# సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్‌ను విజయవంతం చేయాలి

**- అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్, జగిత్యాల జిల్లా పరిపాలన శాఖ, ఎన్. ఎస్. ఎస్, ఎన్. సి. సి. సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్‌ను విజయవంతం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ ఆదేశించారు. శనివారం జగిత్యాల కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో కార్యక్రమ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. అనంతరం సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, చురుగ్గా పాల్గొనాలని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 31 ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్ఏ150 యూనిటీ మార్చ్‌ను మేరా యువ భారత్ పోర్టల్ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మేరా యువ



భారత్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం. వెంకట రాంబాబు, పి. వెంకటరమణ డిఎస్పి జగిత్యాల్, డాక్టర్ కె. రవికుమార్ డివైఎస్ఓ, డి. నాగభూషణం ప్రిన్సిపాల్ ఎస్ కే ఎన్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ జగిత్యాల్, డాక్టర్ ఏ. శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ పి. రాజు ఎన్సిసి ఇంచార్జ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ కే ఎన్ ఆర్ కాలేజ్, బి. హరిచరణ్రావు, భారత్ స్కౌట్ సైడ్ గైడ్స్ అధికారి జగిత్యాల్ జిల్లా, పౌర సంబంధాల శాఖ తరపున డి నరేష్ మేరా యువభారత్ ప్రోగ్రాం అధికారి బి. రవీందర్‌లు పాల్గొన్నారు.

## నేరం చేస్తే శిక్ష తప్పదు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- 83 కేసుల్లో 92 మందికి జైలు శిక్షలు, జరిమానాలు**

**సూర్య జగిత్యాల**



నేర నియంత్రణలో, న్యాయస్థానాలలో న్యాయ నిరూపణలో జిల్లా పోలీసులు విశేష ఫలితాలను సాధిస్తున్నారని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఈ సంవత్సరం జనవరి నుండి అక్టోబర్ వరకు పది నెలల కాలంలో జిల్లా పోలీసు శాఖ సమగ్రంగా వ్యవహరించి న్యాయస్థానాల్లో 83 కేసుల్లో తీర్పులు వెలువడగా,వాటిలో 92 మంది నేరస్తులకు జైలు శిక్షలు, జరి మానాలు విధించబడ్డాయని ఎస్పి వివరించారు. న్యాయస్థానాల ద్వారా విధించబడిన జైలు శిక్షల వివరాలను ఎస్పీ వెల్లడించారు. హత్య కేసులలో 20 మంది నిందితులకు జీవిత జీవిత ఖైదు విధించబడిందన్నారు. ఐదుగురికి 20 సంవత్సరాల జైలు శిక్ష, మరో ఐదుగురికి 10 సంవత్సరాలు, 9 మంది నిందితులకి ఏడు సంవత్సరాల జైలు శిక్ష. ముగ్గురికి ఐదు సంవత్సరాలు,ఒక్కరికి 4 సంవత్సరాల జైలు శిక్ష, మరికొన్ని కేసులలో 8 మంది నిందితులకి 3 సంవత్సరాల జైలు, మరో 9 మందికి, 2 సంవత్సరాలు, ఆరుగురికి ఒక సంవత్సరం జైలు శిక్షలు విధించబడ్డాయని ఎస్పీ వెల్లడించారు. మరో 26 మంది నిందితులకి సంవత్సరం కంటే తక్కువ కాలపరిమితి శిక్షలు కోర్టు ద్వారా విధించడం జరిగిందని ఎస్పీ వివరించారు. “సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని ఎస్పీ అన్నారు. పోలీసులు, ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణ జరిపి న్యాయ నిరూపణతో శిక్షలు పడేలా చేస్తున్నామన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాలకైనా శిక్ష తప్పదనీ, అందరూ చట్టానికి లోబడేలా ప్రవర్తించాలి,” అని అన్నారు.జిల్లాలో మహిళలపై నేరాలు, మద్యం, గంజాయి, దొంగతనాలు, మోసపూరిత ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, కేసులు త్వరితగతిన దర్యాప్తు చేసి, కోర్టులో పటిష్టమైన సాక్ష్యాలతో ప్రాసిక్యూషన్ విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా ప్రాసిక్యూషన్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు, ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా కేసుల పురోగతిని సమీక్షిస్తూ, తీర్పులు శిక్షల రూపంలో రావడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలు పోలీసుల పట్ల నమ్మకం ఉంచి చట్టం పాటించేలా సహకరించాలని పిలుపునిచ్చారు.

## గో రక్షక్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**సూర్య,రాయికల్**



గో రక్షక్‌పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని రాయికల్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి అన్నారు.రాయికల్ మున్సిపల్ పట్టణంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఇటీవలే హైదరాబాదు సమీపంలోని ఘట్కేసర్ దగ్గర అక్రమంగా గోవులను కబేలాలకు తరలిస్తున్న ఎంఐఎం పార్టీకి చెందిన ఇబ్రహీం అనే వ్యక్తుల నుండి గోవులను రక్షించడానికి, అక్రమంగా గోవులను తరలిస్తున్న లారీలను ఆపి గోవులను రక్షించే ప్రయత్నం చేసిన సోను సింగ్ అలియాస్ ప్రశాంత్ పై ఎంఐఎం గుండాలు ఇబ్రహీం అనే వ్యక్తి తన వద్ద అక్రమంగా ఉంచుకున్న తుపాకీతో సోను సింగ్ అలియాస్ ప్రశాంత్‌పై తుపాకీతో కాల్చడమే కాకుండా తీవ్రంగా గాయపరచడం జరిగిందనీ,ఇట్టి వ్యక్తిని కఠినంగా శిక్షించాలనీ ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో గోవధ నిషేధ చట్టం ప్రకారం అక్రమంగా గోవులను తరలించ రాదని, అట్టి గోవులను రక్షించడానికి కొందరు యువకులు గోవులను రక్షించే క్రమంలో ఇలాంటి ఎంఐఎం గూండాలు విచక్షణారహితంగా అక్రమ ఆయుధాలతో కాల్చడం శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుందని,అలాంటి గోరక్షకులపై యువకులపై రక్షణ కల్పించాల్సిన బాధ్యత స్థానిక ప్రభుత్వాలది, పోలీసు యంత్రంగాలపైన ఉంటుందనీ, ఇటువంటి గుండాలను వెంటనే పట్టుకొని అరెస్టులు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి లు కునరాపు భుమేష్,బన్న సంజీవ్,ఉపాధ్యక్షులు కడార్ల శ్రీను,నాయకులు బోడుగం శ్రీకాంత్, సామల్ల సతీష్, చందా రమేష్, శ్రీ గద్దె సుమన్ ,కటకం కిషోర్, అందె శంకర్, దాసరి రవి,వాసం నరసయ్య, లక్ష్మీకాంతం, వాసం హనుమండ్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తడిసి మొలకెత్తిన మక్కలు

**- అకాల వర్షాలతో అన్నదాతకు నష్టం**

**- ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిపై బిఆర్ఎస్ నిరసన**

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఆరబోసిన మొక్కజొన్నలు అకాల వర్షాలకు తడిసిపోయి ఆరబోసిన చోటే మొలకెత్తడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల పక్షాన మండల బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో మొలకెత్తిన మొక్కజొన్నలను చూపుతూ శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటీసి సంది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం మద్దతు ధరకు కొంటుందని ఆశతో వ్యవసాయ మార్కెట్‌లో ఆరబోసి రోజుల తరబడి ఎదురు చూస్తున్న రైతులను ప్రభుత్వం, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తడిసిన మొక్కజొన్నలతో సహా సకాలంలో మ్యాచర్ వచ్చిన అన్నిటిని కొనుగోలు చేయాలని లేని యెడల రైతులతో కలిసి పెద్దఎత్తున దర్నాలు చెపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట శ్రీనివాస్, దేవ మల్లయ్య, బండి లింగ స్వామి, మోరపు గంగరాజం, బొడ్డు రాజేష్, డబ్బ రమేష్, చిట్యాల లక్ష్మణ్, నాగేంద్ర బాబు, నల్ల రాజేశ్వర్, ఉయ్యాల లక్ష్మణ్, రామ్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

**సూర్య గొల్లపల్లి**



పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలనీ పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి ప్రకాష్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామంలో జరుగుతున్నటువంటి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి ప్రకాష్ గారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులను ఎప్పటికి అప్పుడు గమనిస్తూ ఉండాలని ఏ చిన్న అనుమానం కలిగిన పశువైద్యాధికారికి సంప్రదించాలని సూచించారు. 250కి పైగా పశువులకి టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ రవీందర్, సిబ్బంది VLO రవీందర్, LSA రాజశ్రీ, రవి, నిశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

**- జగిత్యాల ఆర్డీవో మధుసూదన్**

**సూర్య జగిత్యాల అర్బన్**



వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షర్హులేనని, జైలు శిక్ష, జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి. మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల సంక్షేమ చట్టం అవగాహన ప్రచార పత్రిక లను ఆర్డీవో ఆవిష్కరించారు.అనంతరం వృద్ధుల కేసుల విచారణ నిర్వహించారు. సంరక్షణ చట్టం కింద పెట్టిన కేసుల్లో కొడిమ్యాల మండలం హిమ్మత్ రావు పేటకు చెందిన కముటము మల్లయ్య, రాయికల్ మండలం అల్లీపూర్ కు చెందిన దాసరి లక్ష్మీబాయి, జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన అలకుంట ఎంకవ్వల కుమారులు, కోడళ్ళు, కూతుర్లను ఆర్డీవో విచారించారు. తమ కుమారుల నుంచి పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు కౌన్సిలింగ్ అధికారి హరి అశోక్ కుమార్ తన వాదనలు వినిపించారు. ఈ విచారణల్లో ఏ. వో. రవికాంత్,సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కౌన్సిలింగ్ ప్రతినిధులు పి. సి. హన్మంత్ రెడ్డి, వెలముల ప్రకాష్ రావు, ఎఫ్. ఆర్. వో. కొండయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 26 అక్టోబర్ 2025




# రక్తదానంతో ప్రాణం నిలుస్తుంది

**- డిసిపి కరుణాకర్**

సూర్య - సుల్తానాబాద్

ఆపదలో ఉన్నవారికి రక్త దానంతో ఒక నిండు ప్రాణం నిలుస్తుందని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సుల్తానాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కు అపూర్వ స్పందన లభించింది, ఈ శిబిరంలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, ఎలిగేడు, జూలపల్లి, సుల్తానాబాద్, పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది తోపాటు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ అనేక





సందర్భాలలో రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని, రక్తాన్ని దానం చేస్తే ఆపద సమయంలో ఆదుకొని మరొకరి ప్రాణం కాపాడిన వారు అవుతారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో యువత పోలీసులకు సహకరించాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే ఏలాంటి ప్రమాదాలు సంభవించవని, పోలీసులు ప్రజల కోసమే 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారని, పోలీసులకు ప్రజలకు మధ్య సత్ప్రవర్తన కలిగి ఉండాలని తద్వారా సమాజం శాంతి మార్గంలో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు సేవలందించడంలో అనేకమంది పోలీసులు అమరులయ్యారని వారి స్మారకార్థం వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మృతి చెందిన పోలీస్ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. రక్తదానం చేసిన యువకులకు రెడ్ క్రాస్ సొసైటీ ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, పెద్దపల్లి, సుల్తానాబాద్ సిఐ లు సుబ్బారెడ్డి, ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు, శ్రావణ్ కుమార్, అశోక్ రెడ్డి, వేణుగోపాల్ , రమేష్, సన్నత్ కుమార్, మధుకర్, రెడ్ క్రాస్ పెద్దపెల్లి జిల్లా డిస్ట్రిక్ట్ చైర్మన్ కావేటి రాజుగోపాల్, లయన్స్ క్లబ్ ప్రతినిధి వలస నీలయ్య, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్ తోపాటు సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల సిబ్బంది పాల్గొన్నారు. పలువురు రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా తో కుటుంబాలకు ఎంతో మేలు

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

సూర్య కాల్వ శ్రీరాంపూర్




శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పేద కుటుంబాలకు బీమాతో ఎంతో మేలు జరుగుతుందని కాల్వ శ్రీరాం పూర్ మాజీ ఎంపీపీ గోపగోని సార య్య గౌడ్ అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన లోమిత నిర్మల గత సంవత్సరం శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ద్వారా 21,803 ప్రీమియం పాలసీ తీసుకోగా అనారోగ్యంతో లోమిత నిర్మల ఇటీవల మృతి చెందారు. కాగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ద్వారా మం జూరైన 3,76,500 రూపాయల చెక్కును మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏజీఎం రాకేష్ చేతుల మీదుగా నామిని రుకమయ్య కు అందజేశా రు.అనంతరం అతిథులను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవిత బీమా తీసుకోవాలని వారు సూచించా రు.జీవిత బీమా అవసరంపై గ్రామాల్లో ఎక్కువగా అవగాహన కల్పించాలని వారు తెలిపారు. పాలసీ చేసిన పాలసీదారుడు ప్రతి సంవ త్సరం వారి వారి పాలసీలను రెన్యువల్ చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభు త్వం లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలపైన భారతదేశంలో ప్రతి ఒక్కరికి జీవిత బీమా కలిగి ఉండాలని ఉద్దేశంతో జిఎస్టి తొలగించిందని అన్నారు. 2047 సంవత్సరంలోగా ప్రతి వ్యక్తికి జీవిత బీమా కలిగి ఉంటే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది అన్నారు. ప్రతి ఒక్కరూ జీవిత బీమా కలిగి ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, ఏజిఎం రాకేష్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఓజ్జ శ్రీనివాస్, సేల్స్ ఆఫీసర్ మేకల జనార్దన్ రెడ్డి, డివిజనల్ మేనేజర్ గుర్రం శివ ,బ్రాంచ్ మేనేజర్ పిట్టల శివకుమార్,మాజీ సర్పంచులు పొన్నమనేని దేవేందర్ రావు, మాదాసి సతీష్, ఆరెల్లి రమేష్, డి వో లు ,ఎస్ ఓ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ రమణారావును ఆహ్వానించిన పూర్వ విద్యార్థులు

సూర్య సుల్తానాబాద్



ఈ నెల 26 న ఆదివారం బొంతకుంటపల్లి లోని విజయ గార్డెన్ లో నిర్వహిస్తున్న 1975 -76 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరు కావాలని, సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని స్టేజీని లక్ష రూపాయలతో ఆధునీకరణ చేసిన రేకులషేడ్ ను ప్రారంభించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను పూర్వ విద్యార్థులు కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న ), డాక్టర్ దూడం మధుకర్, కమలాకర్ రెడ్డి, కాసిం తో పాటు పలువురు సాదరంగా ఆహ్వానించారు. వీరి ఆహ్వానం పట్ల ఎమ్మెల్యే విజయ రమణారావు సానుకూలంగా స్పందించి హాజరవుతానని తెలిపారు.

## కాటమయ్య విగ్రహానికి రూ.25 వేల ఆర్థిక సహాయం

సూర్య సెంటినరీ కాలనీ



కమాన్ పూర్ మం డలం పెంచికల్ పేట గౌడ సంఘం ఆధ్వ ర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మా ణంలో భాగంగా కాటమయ్య విగ్ర హానికి రూ. 25 వేలు విరాళం అందిం చారు. దాతలు అనవేణ పద్మ శ్రీకాంత్, సుధీర్ లు కలిసి అనవేణ శ్రీనివాస్ జ్ఞాపకార్థం కాటమయ్య విగ్రహానికి ఈ విరాళం అందించారు. వారికి వారి కుటుం బానికి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గౌడ సంఘ సభ్యులు అందరూ కోరుకున్నారు.

## సైబర్ సెక్యూరిటీ పై వర్క్ షాప్ ప్రారంభం

సూర్య పెద్దపల్లి రూరల్



మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళా శాలలో రెండు రోజులపాటు సైబర్ సెక్యూరిటీ అనే అంశంపై వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఇందు లో భాగంగా రాపిడ్ స్కిల్ సంస్థ యొక్క రిసోర్స్ పర్సన్ అమన్ ఎలుగం మాట్లాడుతూ కళాశాలలో అత్యున్నతమైన సౌకర్యాలు కల్పిం చబడ్డాయని కొనియాడారు.

ఇటువంటి సౌకర్యాలు విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం వల్ల వారి భవిష్యత్తు చాలా అత్యున్నతంగా ఉంటుందని కొనియాడారు. ఇందులో భాగంగా కళాశాల చైర్మన్ ఏ.నవీన్ కుమార్ , డైరెక్టర్ నవత , ప్రిన్సిపల్ డాక్టర్ టి శ్రీనివాస్ , అకౌంట్స్ ఆఫీసర్ పి పవన్ కుమార్ , ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, డాక్టర్ వి. శ్రీధర్, అనిల్, శశికాంత్, రమ్య, వినోద, శరణ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు హరించే కుట్ర చేస్తుంది

**-సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

సూర్య సెంటినరీ కాలనీ



కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు హరించే కుట్ర చేస్తుందని సిఐటియు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు.సిఐటియు యూనియన్ 10వ మహాసభల సందర్భంగా ఆర్జీ-3 డివిజన్ లో బైక్ ర్యాలీ నిర్వహించి జెండా రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అవిష్కరణ చేసుకొని మహాసభ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావులు మాట్లాడుతూ సింగరేణి పరిరక్షణకై సమరశీల పోరాటాలు చేయాలని, కొత్త బావులు రావాలని, పని ప్రదేశాలలోని సమస్యల పరిష్కారానికై పోరాడాలని, నివాస ప్రాంత సమస్యల పరిష్కారానికై చొరవ తీసుకోవాలని, తదితర తీర్మానాలు చేసుకున్నారు. సిఐటియు యూనియన్ బలోపేతం తోనే కార్మిక సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. కేంద్రంలోని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికుల హక్కులు హరించే కుట్ర చేస్తుందన్నారు. బొగ్గు పరిశ్రమను కుదిస్తూ భవిష్యత్తు లేకుండా చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రావలసిన వేలాది కోట్ల రూపాయలు చెల్లించడం లేదని, తదితర అన్ని సమస్యల పరిష్కారానికై పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి.విజయ్ కుమార్ రెడ్డి, దొమ్మటి కొమురయ్య, ఏం.వెంకటేశ్వర్లు, ఈ. కుమార్, ఎండి. అహ్మద్ పాషా, కె.వేణుగోపాల్, ఏం.ప్రభాకర్, జి.గోపాల్, ఏ.శ్రీనివాస్, ఐ.శ్రీనివాస్, డి.రవికుమార్, ఏం. బాలరాజు, కె.రాజేశ్, ఎన్.రమణారెడ్డి, కె. సత్తయ్య, హాబీబ్, ఎన్.తిరుపతి, బి.రాయమల్లు, సిహెచ్.ఎల్లయ్య, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-కళాకారుడు దండే తిరుపతి**

సూర్య, సెంటినరీ కాలనీ



కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని చిరుతల రామాయణం కళాకారుడు, గుం డారం నివాసి దండే తిరుపతి కోరారు. శనివారం ప్రపంచ కళాకారుల దినోత్సవం సందర్భంగా ఆయన కళాకారులకు శు భాకాంక్షలు తెలిపారు. కళాకారులకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, అర్హులైన వారికి పెన్షన్ లు ఇవ్వాలని, ఉచితంగా ఇంటి స్థలం, ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని కోరారు.

# పిఆర్సిని వెంటనే అమలు చేయాలి

**- బడుల తనిఖీల పేరిట ఉపాధ్యాయులతో కమిటీలు వేయడం సబబు కాదు - టీపీటీఎఫ్ డిమాండ్**

**సూర్య కరీంనగర్**

టి పి టి ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు జంకె రామచంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జంకెరామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ఉపాధ్యాయుల కొరతతో బడలలో బోధనకు ఆటంకం కలుగుతుండగా అనేకమంది ఉపాధ్యాయులను పాఠశాలల తనిఖీల పేరిట కమిటీలుగా ఏర్పరచి బయటకు పంపడం వల్ల ఆయా పాఠశాలల్లో బోధనకు ఆటంకం కలుగుతుందనీ, అందుకే వెంటనే ఉపాధ్యాయుల చేత తనిఖీ చేయించే కార్యక్రమాన్ని మానుకోవాలని, ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేసి నింపావల్సిందిగా కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్య మాట్లాడుతూ మండల విద్యాధికారుల పోస్టులు, ఉపవిద్యాధికారపోస్టులు, అర్హులైన వారికి జె.ఎల్ .గా పదోన్నతులు మొదలగు వివిధ రకాల పోస్టులు నింపాలనీ అలాగే ఉపాధ్యాయులకు రావలసిన వివిధ రకాల జిపిఎఫ్, తదితర పెండింగ్లో ఉన్న బకాయిలన్నీ తక్షణమే చెల్లించాలని పేర్కొన్నారు.



రాష్ట్ర కౌన్సిలర్ అర్కాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్లకు , 2010కి ముందు నియామకమైన వారందరికీ టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఆ దిశలో విద్యా హక్కు చట్టం లోని 23 (2) ను సవరించి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. సీనియర్ రాష్ట్ర నాయకులు కొలుగూరి కిషన్ రావు మాట్లాడుతూ రిటైర్మెంట్ పొందిన ఉపాధ్యాయ ఉద్యోగులకు వారికి రావలసిన బెనిఫిట్స్ సత్వరము చెల్లించాలని, పెండింగ్ బిల్లులను మంజూరు చేసి అకౌంట్స్ లో వెంటనే వేయాలని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న 5 డి. ఎలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, 2023 జూలై నుంచి అమలు కావాల్సిన పి ఆర్ సి వెంటనే అమలు చేయాలని రాష్ట్ర కౌన్సిలర్ అర్కాల శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే అడుగడుగునా రిపోర్టులు, పలు రకాల మీటింగులు, రకరకాల సమావేశాలు పెట్టి బోధనకు ఆటంకం కలిగించవద్దని కోరారు.. ఉపాధ్యాయులను బోధనపైనే దృష్టి సారించే విధంగా చక్కటి వాతావరణం కల్పించాలని వెంటనే సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ఇట్టి సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జంకె రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్య, రాష్ట్ర కౌన్సిలర్స్ అర్కాల శ్రీనివాస్, కొలుగూరి కిషన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయరావు, జిల్లా కార్యదర్శి నాగుల శ్రీనివాస్ పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగలలచంద్రశేఖర్ , సీనియర్ నాయకులు ఎన్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**-మద్దతు ధర పొందాలని రైతులకు పిలుపు**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం గంగారం, ఎలబాక, చల్లూరు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను ప్యాక్స్ చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోవద్దు అని, ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను కొనుగోలు కేంద్రాల ద్వారానే పొందాలని చైర్మన్ రైతులకు సూచించారు. ఏ-గ్రేడ్ రకం క్వింటాలుకు రూ.2389, బి-గ్రేడ్ రకం క్వింటాలుకు రూ.2369 అని, సన్న రకాలకు మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకోవద్దని, తమ కల్లాల వద్దనే ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ఉపాధ్యక్షురాలు గాజుల మేరీ శ్యాంసన్, డైరెక్టర్లు నాగిడి మధుసూదన్ రెడ్డి, ముదుగంటి శ్యాం సుందర్ రెడ్డి, రాంపెల్లి రాములు, నరహరి తిరుపతి రెడ్డి, సిఈఓ ప్రకాష్ రెడ్డి తో పాటు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో శ్రీ సంతాన నాగ శివ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నాగుల చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ ఆరాధ్య దైవమైన నాగదేవతలకు మహిళలు స్థానిక ప్రజలతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి అభిషేకాలు నిర్వహి ంచి పూలు పండ్లతో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎరబాటి కృష్ణ,, మటికే రమేష్, గుండా కేదారి, ఇంగిలే నాగయ్య, ఎరబాటీ శ్రీను, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలోని రుక్మాపూర్, అర్నకొండ,చొప్పదండి గ్రామాల్లో ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను, కొలిమికుంట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం ప్రారంభించారు. అలాగే చొప్పదండి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ధాన్యం శుభ్రం చేసి తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద చొప్పదండి మున్సిపాలిటీకి పలు అభివృద్ధి పనుల నిమిత్తం 15 కోట్ల రూపాయల నిధులు, కొలిమికుంట గ్రామం నుండి మల్లన్నపల్లె మల్లన్న దేవస్థానం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 3.30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు చొప్పదండి మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి ఉత్పత్తిని పెంచాలి

**-జీఎం(పీపీ) సాయిబాబా**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి ఉత్పత్తిని పెంచాలని జీఎం(పీపీ) సాయిబాబా అన్నారు. ఆర్జీ-2 డివిజన్ లో పర్యటించి ఓసీపీ-3 ప్రాజెక్ట్ ను జీఎం(పీపీ) సాయిబాబా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఆర్జీ-2 ఏరియా ఉత్పత్తి లక్ష్య సాధనలో ఓసీపీ-3 ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అధికారులు ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి గని ఉత్పత్తి ఉత్పాదకత ను పెంచడానికి మరింత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఎస్వోటు జిఎం మాలోత్ రాముడు, ఏరియా అధికార ప్రతినిధి & డిజిఎం( పర్సనల్)అరవింద్ రావు, ఐఈడీ డిజిఎంలు మురలీ క్రిష్ణ, చంద్రశేఖర్, ఏరియా రక్షణాధికారి సంతోష్, ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, ఓసీపీ-3 మేనేజర్ భరత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి 77 కోట్లు మంజూరు

**- జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్**

**సూర్య గన్నేరువరం**



దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న బ్రిడ్జి నిర్మాణానికి CRIF కింద అధికారికంగా రూ.77 కోట్ల నిధులు కేటాయించబడినందుకు బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి, పర్మిషన్ మంజూరు చేయడంలో సహకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు. సంపతి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా బ్రిడ్జి నిర్మాణం కోసం జరుగుతున్న పోరాటం ఫలితమందిందని, ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మద్దతు, ప్రజా ప్రతినిధుల కృషి వల్లే ఈ కల సాకారమైందని పేర్కొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని చింతల పల్లె గ్రామంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని మొలం గూర్ పశు వైద్యశాల అధికారి వి. మాధవ రావు నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను ఉచితంగా ఇవ్వగా, పశు వైద్య పరీక్షలు కూడా చేపట్టారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాధవ రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాడి పశువుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. పశు వైద్య, పశు సమర్ధక శాఖ ఆధ్వర్యం లో పశువులకు రోగ నిరోధక పరీక్షలు నిర్వహించి, టీకాలను ఉచితంగా వేయడం జరుగుతుం దన్నారు. పాడి పశువుల పెంపకదారులు ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని పశువుల ఆరోగ్యాన్ని, అభివృద్ధిని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు పాలకులు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్.జి.ఎఫ్.ఐ లో సెయింట్ జార్జ్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్**




ఎస్.జి.ఎఫ్.ఐ మండల, జోనల్, జిల్లా, రాష్ట్రస్థాయి కరాటే, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, చెస్, బాస్కెట్ బాల్, క్రికెట్ వంటి పోటీలు నిర్వహించగా, వీటిలో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(CBSE) నుండి విద్యార్థులు వివిధ ఆటలలో, వివిధ విభాగాలలో పాల్గొని అన్నింటిలో ప్రతిభ చూపారు. U-14 విభాగంలో రాష్ట్రస్థాయికి బాస్కెట్ బాల్ లో సుహాక్షి. ఎన్(7వ తరగతి), కరాటే లో కృషిత్(8వ తరగతి), జోనల్ స్థాయికి ప్రమోద్ మణికుమార్ (7వ తరగతి), జిల్లాస్థాయికి వాలీబాల్ లో చరణ్ ఈశ్వర్ (8వ తరగతి), ఖో-ఖో లో రేవంత్(8వ తరగతి) లు చేరుకున్నారు. U-17 విభాగంలో రాష్ట్రస్థాయికి వాలీబాల్ లో సాయిరాం(9వ తరగతి), కృతిక్ రెడ్డి (10 వ తరగతి), అథ్లెటిక్స్ రన్నింగ్ లో కిషోర్ రెడ్డి (10వ తరగతి) ధృవ్(9వ తరగతి)లు, ఖో-ఖో లో కార్తీక్ (10వ తరగతి), ఆదిత్య(9వ తరగతి)లు, జోనల్ స్థాయికి టేబుల్ టెన్నిస్ లో పునీత (9వ తరగతి)లు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ జోనల్ స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయికి చేరుకున్నటువంటి విద్యార్థులను, ఈ ఆటల్లో పాల్గొన్నటువంటి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండాలంటే ఆటలు ఎంతో ముఖ్యమని తెలుపుతూ, వ్యాయామ ఉపాధ్యాయులను, ఇందుకు ఎంతో సహకరించినటువంటి తల్లిదండ్రులను అభినందించారు.

## జీఎంలు గా పదోన్నతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఇద్దరు ఎజిఎంలకు జీఎంలు గా పదోన్నతి కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్టేట్ విభాగం ఎజిఎం తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ కు, జైపూర్ ఎస్టీపిపి ప్లాంట్ ఈఅండ్ఏం ఎజిఎం ఏం.మదన్ మోహన్ కి జీఎంలు గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 01 వ తేదీన ఈ పదవి అమలు లోకి వర్తిస్తుందని తెలిపారు.

# రిటైరైన ఉద్యోగుల నిరీక్షణ ఎన్నాళ్లు..!?

## - బెనిఫిట్స్ ఇవ్వాలని ర్యాలీ

**సూర్య, హుజురాబాద్**

పదవి విరమణ పొందిన తమకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు విడుదల చేయ కపోవడంతో ఎంతో కాలంగా నిరీక్షిస్తున్నామని, తమకు ఎన్నాళ్లు నిరీక్షణ అంటూ ఆవేదనతో శనివారం హుజురాబాద్ పట్టణంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించారు. తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు సంఘ భవనం నుండి పట్టణంలోని వీధుల గుండా తమ సమస్యలు పరిష్కరించాలంటూ ర్యాలీ నిర్వహించారు. అనం తరం తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కనకయ్యకు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం రిటైర్డ్ ఉద్యో గుల సంఘం అధ్యక్షు లు మహ్మద్ ఉస్మాన్ పాషా మాట్లాడుతూ... ఉద్యోగ పదవి విరమణ అనం తరం రిటైర్డ్



ఉద్యోగులకు వచ్చే బెనిఫిట్స్ ప్రభుత్వం మంజూ రు చేయడంలో జాప్యం చేస్తుందని అన్నారు. పదవి విరమణ పొందిన తర్వాత వచ్చే డబ్బుతో వివిధ పనులు చేసుకోవాలని ఆలోచనతో రిటైర్డ్ ఉద్యోగులు ఉంటారని, కానీ పదవి విరమణ పొందిన తర్వాత ఆ ప్రయోజనాల కోసం ఏళ్లుగా ఎదురు చూడడం ఇబ్బందిగా ఉందని అన్నారు. వృద్ధాప్యంలో అనేక సమస్యలు వస్తాయని వచ్చే డబ్బుల కోసం ఆలోచిస్తూ మానసికంగా తీవ్ర మైన ఒత్తిడికి రిటైర్డ్ ఉద్యోగులు లోనవుతున్నారని అన్నారు. ఆవేదనతో ఒత్తిడితో ఎంతో మంది వివిధ కారణాల వల్ల మృతి చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వృద్ధులైన తమ పట్ల మానవతా దృక్పథంతో, సానుకూల వైఖరి అవలంబించి తమకు రావలసిన గ్రాట్యూటీ, కమ్యూటేషన్, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ డబ్బులు, ఇతర ఆర్థిక లావాదేవీలు త్వరితగతిన మంజూరు చేసి రిటైర్డ్ ఉద్యోగుల ఆవేదనను తగ్గించాలని ఆయన కోరారు. ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆర్థిక ప్రయోజనాలు ఆలస్యం చేస్తుండడంతో రిటైర్డ్ ఉద్యోగులు కుటుంబ సభ్యుల బాధ్యతలు నెరవేర్చడం కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నా రు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి గంజి జవర్దన్, దుర్గాజి, లక్ష్మయ్య, రాజయ్య, కొన్ని రాజిరెడ్డి, సొల్లు సారయ్య, మల్లయ్య, ప్రభాకర్ లక్ష్మీనారాయణ, గోపాల్ రావు పాల్గొన్నారు.

## దివ్యాంగులు, వయో వృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాలు

**- జిల్లా సంక్షేమ అధికారి యం. సరస్వతి**

**సూర్య, కరీంనగర్**

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహ కార సంస్థ, హైదరాబాద్, ALIMCO వారి సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయో వృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాలు నిర్వహించబడను న్నాయని జిల్లా సంక్షేమ అధికారి యం. సర స్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక శిబిరాలు తేది 28.10.20 25న మానకొం డూర్ మండలం ఎంపిడిఓ, ఎంపిపి కార్యాలయంలో తేది 29.10.2025న సిడిపిఓ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో, అలాగే తేది 30.10.2025న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం, కరీం నగర్‌లో ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించబడును. ఈ శిబి రాలలో దివ్యాంగులు, వయో వృద్ధు లకు బ్యాటరీతో పనిచేసే మోటరైజ్ ట్రైసికిల్స్ (BOMTs), చేతితో నడిపే ట్రైసికిల్స్, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, వాకర్లు మొదలైన సహాయ ఉపకరణాల కోసం ఎంపిక చేయబడును. గత 5 సంవత్సరాలలో బ్యాటరీ ట్రైసికిల్స్ మరియు 4 సంవత్సరాలలో ఇతర ఉపకరణాలు పొందిన వారు ఈ శిబిరాలకు అర్హులు కారని తెలియ జేయబడింది.

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE AT KARIMNAGAR**
**O.S.No.558 of 2021**

Between:
**Bank Of India, Karimnagar R/by its Manager**
.....Plaintiff
AND
**Guvvala Sathyam**
....Defendant

To,
**Guvvala Sathyam S/o. Rajamallu R/o H.No.9-5-172, Shivanagar colony of Karimnagar District Proper-505 001 Cell:9618664333**
...Defendant

Take notice that the above Suit is filed by the above-named Plaintiff again st you for Recovery of money of Rs.1, 46,807/- with future interest @ 8.80% and the same is **posted on 19.11.2025 at 10.30 A.M.** for your appearance. You are hereby directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above. Otherwise, the matter will be heard on your absence.
Date: 25.10.2025
//BY ORDER OF THE COURT//
**Sd/-**
**AMBALLA MADHAVI**
**Advocate**
**Off: 7-2-894, Mankammathota, Karimnagar**
**Ph.no. 9849688963**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్వవికాస్ పేరెంటింగ్ ఓరియెంటేషన్ కార్యక్రమం

**సూర్య, కరీంనగర్**



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్, కరీంన గర్‌లో స్వవికాస్, పేరెంటింగ్ ఓరి యెంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆధునిక యుగంలో జాగ్రత్తమైన, సానుభూతి గల తల్లిదండ్రులుగా ఎలా మారాలనే దానిపై దృష్టి సారించిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నా రు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్ట్, కెరీర్ కోచ్ మరియు పేరెం టింగ్ నిపుణుడు సుధీర్ సాంద్రా ప్రధాన వక్తగా హాజరై "ఆధునిక యుగం లో చైతన్యపూర్వక తల్లిదండ్రిత్వం" అనే అంశంపై చక్కటి మార్గదర్శకతని చ్చారు. పిల్లలతో భావోద్వేగ అనుబంధం, అవగాహనతో కూడిన సంభా షణ, సానుకూల క్రమశిక్షణ ప్రాధాన్యతపై ఆయన విలువైన సూచనలు అందించారు. అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కొమరయ్య సౌగాని, మ్యానేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సౌగాని, ప్రిన్సిపాల్, వక్తలు, అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్, నిర్వాహక సిబ్బంది ఈ కార్యక్రమా న్ని సమన్వయం చేసి, తల్లిదండ్రుల చురుకైన భాగస్వామ్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ప్రశ్నలు– సమా ధానాల సెషన్‌తో ముగిసింది. తల్లి దండ్రులు స్కూల్ చేపట్టిన ఈ విలువైన కార్యక్రమాన్ని అభినందించారు.



## అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో మా ప్యానల్ 100% గెలుస్తుంది

**- వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో తమ ప్యానల్ పూర్తి విజయం సాధి స్తుందనే నమ్మకంను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు వ్యక్తం చేశారు. తమ అభ్యర్థులంతా మంచి అనుభవం, ఆలోచన, ఆశయంతో పనిచేసే వారని పేర్కొన్నారు. శనివారం వెలిచాల ప్రజా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గెలిచిన తర్వాత అర్బన్ బ్యాంకులో వినూత్న సంస్క రణలు తీసుకువచ్చి, డిపాజిట్లను మూడింతలు పెంచి నాలుగు కొత్త బ్రాంచ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఖాతాదారుల భద్రతకు ప్రాధాన్యతని స్తూ, నమ్మకమైన సేవలు అందించడమే లక్ష్యమని చెప్పారు. ఈ సందర్భంగా హైదరాబాదులో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, విప్ ఆది శ్రీనివాస్‌లను కలిసి ప్యానల్ అభ్యర్థులు ఆశీర్వాదం పొందినట్లు తెలి పారు. అర్బన్ బ్యాంకును రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపేలా తమ ప్యానల్ కృషి చేస్తుందని రాజేందర్ రావు స్పష్టం చేశారు.



## చైతన్య స్కాలర్‌షిప్ టెస్ట్-2025

**సూర్య, కరీంనగర్**




పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు కార్పొ రేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో శ్రీ చైతన్య IIT-JEE, NEET అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 2న స్కాలర్‌షిప్ టెస్ట్-2025 నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్ యం. రమేశ్‌రెడ్డి తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు 100% వరకు ఫీజు రాయితీతో పాటు ఆకర్షణీయ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి ల్యాప్‌టాప్, 2 నుండి 10వ ర్యాంకు వరకు టాబ్‌లు మరియు ఇతర రివార్డులు అందజేయను న్నట్లు పేర్కొన్నారు. పరీక్ష రిజిస్ట్రేషన్ లింక్: https://forms.gle/rVc2mTjFDDwrdYna9 పరీక్షా సమయం ఉదయం 10 నుండి 11.30 వరకు. పరీక్ష కోసం నమోదు చేసుకున్న విద్యార్థుల కోసం లక్కీ డ్రా కూడా నిర్వహించబడుతుంది. ఇందులో మొదటి బహుమతిగా LED టీవీ, రెండ వ బహుమతిగా సైకిల్, మూడవ బహుమతిగా మొబైల్ ఫోన్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపల్స్ ఎజియమ్ శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొ న్నారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 98485 87584, 9912349038, 9000993705, 9849072929.



## ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలను ప్రారంభించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి

**సూర్య, కరీంనగర్**



క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూరడమే కాకుండా ఒత్తిడి నుండి ఉపశ మనం పొందుతారని తద్వారా విజయ అవకాశాలను మెరుగుపరచుకోవడానికి చేయూతనిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక భగత్ నగర్ లోని స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీలో కరీంనగర్ జిల్లా ఎస్జీఎఫ్ కార్య దర్శి వేణుగోపాల్, అకాడమీ ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసినటువంటి అండర్ 19 బాల బాలికల ఎయిర్ రైఫిల్ షూటింగ్ ఎంపిక పోటీల ప్రారం భోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు విద్యారంగం తో పాటు క్రీడారంగంలో నైపుణ్యం పొందే విధంగా ప్రోత్సాహం అందించా లని మరియు క్రీడారంగంలో నైపుణ్యం పొందడానికి కావలసినటువంటి వనరులను సమకూర్చి వాటిలో నిష్ణాతులుగా చేయాలని సూచించారు. తల్లి దండ్రులు సైతం వారి పిల్లలకు ఇష్టమైనటువంటి క్రీడా రంగాలలో శిక్షణ ఇప్పించి వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ అరుణ్ తేజ, పిఇటిలు, పిడిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి, లక్ష్మీదేవి పల్లి, నేదునూరు, వచ్చు నూర్, రామ్ హనుమాన్ నగర్, జుగుండ్ల గ్రామంలో వడ్ల కొనుగోలు సెంటర్లను సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, సొసైటీ సి.ఇ.ఓ ఆంజ నేయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్య దర్శి లింబనిల్ కుమార్ మామిడి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో యువ జన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కర్ర మణికంఠ మండల ఎస్సీ సెల్ అధ్య క్షుడు రెడ్డిగాని రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల మధు యాదవ్, గం గుల లక్ష్మారెడ్డి, ఉప్పులేటి సతీష్, వడ్లకొండ తిరుపతి గౌడ్, బండిపెల్లి బాల య్య మండల్ నాయకులు జంగా రామకృష్ణారెడ్డి, మల్లెతుల తిరుపతి మాజీ సర్పంచ్ మల్లెత్తుల అంజయ్య సీనియర్ నాయకులు కొమ్మెర సుధా కర్ రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి, రైతు లు హమాలీలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా కెమిస్ట్రీ వీక్ సంబరాలు

**సూర్య, కరీంనగర్**



అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశా లలో కెమిస్ట్రీ వీక్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేం దర్ రెడ్డి మాట్లాడుతూ రసా యన శాస్త్రం దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రధాన అతిథిగా హాజరైన డా. కెప్టెన్ బి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రసాయన శాస్త్రం మన జీవనశైలిని సులభతరం చేసే అద్భుత శాస్త్రమని పేర్కొన్నారు. రసాయన అణువుల లోతుల్లో దాగిన రహస్యాలను అర్థం చేసుకోవడం ద్వారా అనేక ఆవిష్కరణలకు బీజం వేయవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రసాయన శాస్త్రంలో ఉన్నత స్థాయి జ్ఞానం పెం పొందించేందుకు పలు బోధనా విధానాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0కు సిరిసిల్ల మున్సిపాలిటీ ఎంపిక

**- సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**సూర్య, సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్ర వాల్ అధికారులను ఆదేశించారు.అమృత్ 2.0 పథకం కింద సిరిసిల్ల మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో వివిధ శాఖల అధికారులతో శని వారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఐఎస్ సాంకేతికత ఆధారంగా బేస్ మ్యాప్స్,ల్యాండ్ యూజ్ మ్యాప్స్,మాస్టర్ ప్లాన్లు,అర్బన్ జియో-పోర్టల్ సిరిసిల్ల మున్సి పాలిటీ అభివృద్ధికి దోహదపడుతుందని తెలి పారు.ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించినట్లు వెల్లడించారు.వివిధ జిల్లా శాఖ అధికారులు సంబంధిత వివరాలు మొత్తం అందజేయాలని తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు,భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలన్నారు.మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు,రోడ్లు,విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు.వారం రోజుల్లో వివిధ శాఖల జిల్లా అధికారులు సంబంధిత డేటాను ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధిని భవిష్యత్తులో చేపట్టాల్సిన పనుల వివరాలు అందజేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత




అధికారులం దరు భాగస్వామ్యంకావాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు,జీ ఐ ఎస్ హబ్ డీటీసీపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీ యాదవ్, డీటీసీపీవో వరంగల్ ఏడీ జ్యోతి,సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా,డీటీసీపీవో అన్వార్,వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా

# డంపు యార్డులో చెత్తను నిలపాలి

**- కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య, కరీంనగర్**

స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డంపు యార్డులో చెత్తను నిలపాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కు చెందిన డంపు యార్డును గురువారం రోజు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులతో కలిసి సందర్శించారు. డంపు యార్డు ప్రాంతం మొత్తం పర్యటించి తనిఖీ చేసి పరిశీలించారు. చెత్తను డంపు చేసేందుకు స్థలం లేదని వాహనదారులు ఎక్కడ పడితే అక్కడ డంపు చేయడంతో... స్థానిక ప్రజలు ఇబ్బం దులకు గురౌతున్నారనే నేపథ్యంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ డంపింగ్ యార్డులో చెత్తను వేసేందుకు అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. వాహనాల్లో వచ్చే చెత్తను గేటు సమీపంలో వేయకుండ దూర ప్రాంతంలో వేసేందుకు తగిన చర్యలు తీస్కోవాలని ఆదేశిస్తూ.... డంపు యార్డు లో చేపట్టాల్సిన కార్యక్రమాల పై ఇంజనీరింగ్, సానిటేషన్ అధికారులకు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ..... డంపింగ్ యార్డులో చెత్తను ఒక పద్ధతి ప్రకారం డంపు చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. గుట్టలు గుట్టలుగా పేరుకు పోయిన ఎత్తు పల్లాలను చదును చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డుకు వచ్చే చెత్త వాహనాలు లోపలి వరకు వెళ్లేలా చక్కటి రోడ్ల ఫార్మేషన్ చేయాలన్నారు. ప్రతి రోజు చెత్త వాహనాలు డంపు యార్డు కు వచ్చే సమయంలో ప్రత్యేకంగా ఒక వ్యక్తిని నియమించి... వాహనాలు లోపలికి వెళ్లి క్రమపద్ధతిలో చెత్తను డంపు చేసేలా చర్యలు తీసుకోవాలని పారిశుధ్య అధికారులను ఆదేశించారు. డంపు యార్డులో బ్లాక్ లను ఏర్పాటు చేసి... బ్లాక్ వారిగా వహనాలలో వచ్చే చెత్తను డంపు చేయించాలని అధికారులను ఆదేశించారు. డంపు యార్డు లో వేసే చెత్త



ద్వారా స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీస్కోవాలని కోరారు. డంపు యార్డు ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు రాకుండా ప్రక్షాలన చేసేందుకు చర్యలు తీస్కోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, డీఈ లచ్చిరెడ్డి, ఎంహెచ్ ఓ సుమన్ పారిశుధ్యం, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

# ప్రజల ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ - నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన సిపి**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో శనివారం జరిగిన నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పోలీస్ అధికారులతో నేరాల పరిస్థితిని సమీక్షిం చి, పలు కీలక సూచనలు చేశారు .కమీషనర్ మాట్లాడుతూ పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేసి ప్రజల ఫిర్యాదు లను త్వరగా పరిష్కరించాలని, అలసత్వం ప్రదర్శించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పోలీస్ స్టేషన్ల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. ఎస్.హెచ్.ఓ.లు పోలీస్ స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచి, మాదకద్రవ్యాలు, అక్రమ ఇసుక రవాణా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.గంజాయి నిర్మూలనకు పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపు అవసరమని పేర్కొన్నారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి బ్లాక్ స్పాట్స్ గుర్తించి చర్యలు తీసుకోవాలని,




కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని సూచిం చారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ (పరిపాలన), భీంరావు (ఏ.ఆర్.), ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, మాధవి, శ్రీనివాస్, వేణుగోపాల్, విజయకుమార్, వాసాల సతీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

---

# మౌలిక వసతులు, ప్రజా అవసరాలకు అభివృద్ధి నిధులు ఖర్చు.

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్.**

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల పట్టణ మెప్మా కార్యాలయం లో మున్సిపల్ అధికారులతోఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి జగిత్యాల పట్టణానికి 62.5 కోట్లు,రాయికల్ పట్టణానికి 15 కోట్లు నిధులు కేటాయించారని,జగిత్యాల రాయికల్ పట్టణం లో అత్యంత ప్రాధాన్యత ప్రకారం ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పట్టణంలో ప్రతి పైసా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండి,దశాబ్ద కాలంగా లేదా 5 ఏండ్లుగా నివాసం ఉన్న ప్రాంతాల ప్రజలకు డ్రైనేజీ రహదారుల నిర్మాణం కోసం ప్రాధాన్యత ఇవ్వాలని,పట్టణంలో మౌలిక సదుపాయాలు,స్మశాన వాటికలు,కరెంట్ పోల్స్,పార్కులు ,జిమ్ లు,మైదానాల అభివృద్ధి ,జగిత్యాల పట్టణంలో విలీన ప్రాంతాల్లో,అర్బన్ హౌసింగ్ కాలని డబల్ బెడ్ రూం కాలనిలో ,టి ఆర్ నగర్ ఇలా ప్రాధాన్యత ప్రకారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల రాయికల్ పట్టణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రాయికల్ మున్సిపల్ కమిషనర్ లు స్పందన, మనోహర్ గౌడ్, డి ఈ ఆనంద్, ఎ ఓ మెప్మ శ్రీనివాస్, ఎ ఈ లు శరన్ అనిల్ లక్ష్మీ, టి బి పి ఓ శ్రీకర్, వర్క్ ఇన్స్పెక్టర్ లు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె వైద్యం పగటి వరకేనా..?

**- మధ్యాహ్నమే మాయమవుతున్న ఎంఎల్ హెచ్ పి లు**

**- ప్రజలకు అందని పల్లె వైద్యం**

**సూర్య, మల్లాపూర్**

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి ఆయా గ్రామాలకు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్ హెచ్ పి) లతో పాటు ఏఎన్ఎం, ఆశా కార్యకర్త లను వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కాని మల్లాపూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎంఎల్ హెచ్ పి లు సమయపాలన పాటించకపోవడంతో పేద ప్రజలకు పల్లె దవాఖానా వైద్యం అందని ద్రాక్ష గా మారింది. ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించాల్సి వుండగా ఫోటో ఒక్కటే ధ్యేయంగా అప్లోడ్ చేసామా అంతే సంగతి అన్నట్లు మధ్యాహ్నం కాగానే కొందరు ఎంఎల్ హెచ్ పి లు మాయం అవుతున్నారు. దీంతో వైద్యం కోసం పల్లె దవాఖానా లకు వస్తున్న ప్రజలకు ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు తప్ప ఎంఎల్ హెచ్ పి లు లేకపోవడంతో సలహా, సూచన లతో వెనుతిరిగే పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు పల్లె దవఖానా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాలి.



## రోడ్డు పక్కనే చెత్త....!!

**సూర్య, హుజురాబాద్**

**హుజురాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్డు లో పెద్దమోరి పక్కన రోడ్డు పై చెత్త వేస్తుండడంతో అటుగా వెళుతున్న ప్రజలు, వాహన దారులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు దీనిపై దృష్టి సారించి, చెత్తను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.**

# ప్రభుత్వానికి తోడుగా స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరం

## - ప్లాస్టిక్ బ్యాగ్ లు నివారించినప్పుడే అనారోగ్యం నుంచి దూరం - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ పరిశుభ్రత అభివృద్ధి వైపు ముందుకు సాగుతున్న తరుణంలో ప్లాస్టిక్ బ్యాగులు నివారించకుంటే అనారోగ్యం తప్పదని ప్రజలు అర్థం చేసుకోకుంటే ఇక ప్రమాదమేనని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ఆపి - రోటరీ క్లబ్ - ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణ పరిశుభ్రతలో ప్రధాన పాత్రధారులైన సుమారు 300 మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు శనివారం ఉదయం 5 గంటలకు మున్సిపల్ కార్యాలయం, ఎల్ వి ఆర్ మాల్, ప్రధాన వ్యాపారం కూడలి టవర్, అంగడి బజార్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలలో జనపనార బ్యాగులను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో పాటు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్, పాల్గొని ఈ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రొటేరియన్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ఆపి - అంతర్జాతీయ సంస్థ రోటరీ క్లబ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు జనపనార బ్యాగులు పంపిణీ చేసి, వారి ద్వారా పట్టణ పరిశుభ్రత పట్ల ప్లాస్టిక్ బ్యాగుల నివారణ కోసం ప్రజలకు ఒక సందేశం ఇవ్వాలన్న ఆలోచనతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని




వివరించారు. గత నాలుగు దశాబ్దాలుగా సామాజిక కార్యక్రమాలను పట్టణంలో చేపడుతున్న ఆపి, రోటరీ క్లబ్, స్వచ్ఛంద సంస్థలు ఆహ్లాదకరమైన పార్క్ నిర్మాణం, సత్య హరిశ్చంద్ర స్మశాన వాటిక, ప్రధాన వ్యాపార కూడలి టవర్ లాంటి ప్రాంతాల కూడళ్లు ఆధునికరించడంలో తమ వంతుగా భాగస్వామ్యం అయ్యామని వివరించారు. పట్టణంలో ప్రతి వార్డును ప్రధాన రోడ్లను ఆధునికరించడంలో అభివృద్ధి పరచడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న సందర్భంలో ప్రభుత్వానికి తోడుగా స్వచ్ఛంద సంస్థలు సహకరించడం ఎంతో అవసరమని అన్నారు ఈ నేపథ్యంలోనే ఆపి, రోటరీ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు పారిశుధ్యం ప్లాస్టిక్ రహిత సమాజం కార్యక్రమంలో భాగస్వాములతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు. మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు ప్లాస్టిక్ నివారించడంలో పట్టిన ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారం రోజుల పాటుగా విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అయినప్పటికీ ప్లాస్టిక్ బ్యాగులను వాడడం ఆపకపోతే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ వల్ల ఏ ఒక్కరికి క్యాన్సర్ వచ్చినా కనీసం ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయల వరకు ఆర్థిక భారం పడుతుందని, అదే నిషేధిత ప్లాస్టిక్ బ్యాగులను నివారించినప్పుడు ఎలాంటి అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యవంతులుగా ఉండగలుగుతామని స్పష్టం చేశారు. అలాగే పట్టణ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరగానే మంజూరు చేయడం జరిగిందని, ఇందుకుగాను ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మంచాల కృష్ణ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్య నిర్వహణ కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ తో పాటు రోటరీ క్లబ్ అధ్యక్షుడు చారి, పూర్వ అధ్యక్షుడు టీవీ సూర్యం, సభ్యులు కాశీరావు తో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బొడ్ల జగదీష్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థి విద్యుత్ షాక్ కు గురైన హాస్టల్ ను పరిశీలించిన ఎమ్మార్పిఎస్ నాయకులు

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో ఎస్సీ వసతి గృహం లో గురువారం ప్రమాద వశాత్తు విద్యుత్ హై పవర్ షాక్ తో మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన బొల్లె హిమేష్ చంద్ర గాయపడగా సంఘటన స్థలానికి ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం వెళ్లి పరిశీలించారు. అధికారుల నిర్లక్ష్యంవల్లే ఈ సంఘటన జరిగింది కావున బాలునికి మెరుగైన వైద్యం అందించి ఎంత ఖర్చు అయినా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. అలాగే హాస్టల్ పైన హై పవర్ కేబుల్ సరఫరా ఉండడంతో ఈ ఘటన జరిగిందని తక్షణమే ఆ కరెంటు టవర్ ని తొలగించాలి లేదా హాస్టల్ ని అక్కడినుండి మరొక చోటకి తరలించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసి సంఘటనపై పూర్తి విచారణ చేపట్టి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ధూమాల గంగారం, ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా క్రీడల్లో రాణించిన గురుకుల విద్యార్థినిలు

**సూర్య మల్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలోమేరా భారత్ మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 22 23 తేదీల్లో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్,నందు బాలికల విభాగంలో కబడ్డీ, ప్రథమ, వాలీ బాల్ లో,ప్రథమ, స్థానం, అథ్లెటిక్స్ నందు 100మీటరులు, 200మీటర్లు, shotput నందు ప్రథమ, ద్వితీయ స్థానం లు సాధించి జిల్లా క్రీడల్లో అత్యధిక బహుమతులతో తాటిపల్లి విద్యార్థిని లు రాణించారుఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ మానస మాట్లాడుతూ మా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు మధు లిక కృషి ద్వారా పిల్లలను ఉదయం ,సాయంత్రం,వేళల్లో ప్రతి రోజు శిక్షణ ఫలితంగా క్రీడల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నామని పిటి మధు లిక ను, విద్యార్థిని లను అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా జడ్జి కుంచాల సునీత అన్నారు. శనివారం పట్టణంలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి కుంచాల సునీత, సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ కే స్వప్న రాణి, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే నేరాలు చేయడానికి భయపడతారని సూచించారు. నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ, జువైనల్ జస్టిస్ చట్టం, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్, వెహికల్ యాక్ట్ సంబంధిత చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాల దిశగా అడుగులు వేయాలని అన్నారు. అనంతరం డిడబ్ల్యుఓ మెంబర్ మర్రి శ్యామల విద్యార్థులచే డ్రగ్స్ విముక్తి ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ అలెంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్ రజనీ దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనుగోలు సెంటర్లోనే వడ్లు అమ్ముకోవాలి

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



వడ్ల కొనుగోలు సెంటర్లు లో రైతులు తమ వడ్లనుఅమ్ముకొని మద్దతు ధర పొందాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంఅన్నారు శనివారం మండలంలోని రామన్నపేట ముత్యం పేట నూకపల్లిమల్యాల గ్రామాల్లోని పి.ఏసిఎస్ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించొద్దని కొనుగోలు సెంటర్ల లో తమ వడ్లు అమ్మి మద్దతు ధర ఏ గ్రేట్ రకానికి2389 బి గ్రేడ్ రకానికి2369 పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి వెల్మ లక్ష్మారెడ్డి మల్యాల సింగల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి ఎంపీడీవో స్వాతి ఐకెపి ఎపిఎం దేవరాజ్ సి సి లు కృష్ణ మోహన్ చిన్న మల్లయ్య కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల సతీష్ రెడ్డి మ్యాక లక్ష్మణ్ తాళ్ల హరినాథ్ దిండు ప్రవీణ్ కుమార్ శ్రీ కోట శ్రీకాంత్ నులుగొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

**సూర్య సారంగపూర్**



రవి సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని తహసిల్దార్ వహీదుద్దీన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సింగిల్ విండో కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట రెవెన్యూ పరిశీలకులు వెంకటేశం, సారంగాపూర్ సింగిల్ విండో అధ్యక్షుడు నరసింహారెడ్డి తదితరులున్నారు.

# వాతావరణ మార్పుతో రైతుల్లో ఆందోళన మొదలు

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలోని గ్రామాల్లో గత రెండు రోజులుగా వాతావరణం మారిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆకాశం మేఘావృతమై అక్కడక్కడ చిరుజల్లులు కురుస్తుండటంతో కోతకు, కాతకు సిద్ధంగా ఉన్న వరి, పత్తి పంటలు తడిసి పోతున్నాయి. ఈ వర్షాలతో పంటల్లో తేమ శాతం తగ్గకపోవడం రైతులను ఆందోళనలోకి నెట్టింది. తేమ ఎక్కువగా ఉండటంతో మార్కెట్ యార్డుల్లో మద్దతు ధరలు దక్కడం కష్టమవుతోంది. పంటను కోయాలంటే తడిగా ఉండటం, నిల్వ చేయాలంటే పాడైపోయే అవకాశం ఉండటంతో రైతులు ఇరుకులో పడ్డారు. ఇప్పటికే పత్తి ధరలు తగ్గడంతో రైతులు నిరాశ చెందగా, వరి పంటకు కూడా తేమ సమస్య తలెత్తడం మరింత కష్టాన్ని తెచ్చిపెట్టింది. వర్షం ఎప్పుడు ఆగుతుందో తెలియక రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. సూర్యకాంతి లేక పంటలు ఆరకపోవడంతో కోత పనులు నిలిచిపోయాయి. తేమ తగ్గకపోతే పంట నాణ్యత దెబ్బతిని నష్టాలు తప్పవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతుల ఇబ్బందులను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# బావిలో దూకి మహిళ మృతి

**సూర్య సారంగపూర్**



సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామానికి చెందిన మహిళ శనివార0 ఉదయం గ్రామ శివారులో గల వ్యవసాయ బావిలోకి మృతి చెందినట్లు సారంగాపూర్ ఎస్సై పాకాల గీత తెలిపారు. పెంబట్ల గ్రామానికి చెందిన గాజంగి జమున (60) అనారోగ్యంతో బాధపడుతుంది. అలాగే ఆమె పెద్ద కూతురుకు పెళ్లి అయిన ఆరు నెలలకి విడాకులు రావడంతో తీవ్ర మానసిక క్షోభకు గురై జీవితంపై విరక్తి చెంది మనస్థాపంతో గ్రామ శివారులో గల వ్యవసాయ బావిలో దూకింది. గమనించిన స్థానికులు వ్యవసాయ వద్దకు వెళ్లి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతురాలికి కుమారుడు, కూతురు ఉన్నారు. కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై గీత పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని ఆయా గ్రామాల లో కార్తీక మాసం సందర్భంగా నాగుల చవితి పండుగ రోజు మహిళలు పుట్ట వద్ద పాలు, పండ్లు, పువ్వులు, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూ సాంప్రదాయాలలో పండుగలకు, ఆచారా లకు విశేష ప్రాధాన్యం ఉంది. కార్తీక మాసంలో వచ్చే అనేక పర్వదినాలు, పూజలు ఇందుకు నిదర్శనం. ఇందులో భాగంగా శనివారం వచ్చే నాగుల చవితికి గాను పాములకు పాలు పోయడం అనేది విశేషమైన ప్రాధాన్యత ఉంటుందని మహిళలు, భక్తులు అన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థ పటిష్టానికి కృషి చేస్తుంది

### - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య, రాయికల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థ పటిష్టానికి కృషి చేస్తుందనీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణ ఇటిక్యాల రోడ్డు లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 17 లక్షల నిధులతో మౌలిక వసతుల కల్పన అభివృద్ధి పనులకు జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు బస్సు సౌకర్యం కోసం వినతి పత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యానికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థ పటిష్ఠ తకు కృషి చేస్తుందనీ ఆయన అన్నారు. ప్రైవేట్ కి దీటుగా ప్రభుత్వ విద్యా బోధన కొనసాగుతుందని,నూతన సాంకేతికత తో విద్య బోధన కోసం ఉపాధ్యాయుల కు వేసవి శిక్షణ



ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపా రు.విద్య శాఖ మంత్రి గా ఉన్న ముఖ్యమంత్రి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అత్యదిక నిధులు వెచ్చిస్తున్నారు అని,200 కోట్లతో ఇంటి గ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ మంజూరు చేయటం జరిగింద న్నారు.ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం తో ప్రభుత్వ కళాశాలల్లో కొంత విద్యార్థుల సంఖ్య తగ్గిందనీ,తల్లి దండ్రులు కూడా నిత్యం పిల్లలను కనిపెడుతూ చదువులో వారిని ప్రోత్సహించాల న్నారు.జగిత్యాల జిల్లా లో 70 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల స్కీమ్ తో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందనీ,5 లక్షల తో సారంగాపూర్,7 లక్షలు బీర్ పూర్ జూనియర్ కళాశాల అభివృద్ధి పనులు నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారుఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్ గౌడ్,ఎంపీడీవో చిరంజీవి, తహసిల్దార్ నాగార్జున,ఇరిగేషన్ ఈఈ ఖాన్,డి. ఈ. వజిద్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,నాయకులు గన్నె రాజిరెడ్డి,కోల శ్రీనివాస్ రవీందర్ రావు అచ్యుత రావు సామల వేణు,నారాయణ గౌడ్, శ్రీనివాస్, గంగారెడ్డి,శ్రీనివాస్ గౌడ్,మోర రామ్మూర్తి,ముకీద్, జిల్లా ఇంటర్ విద్యా అధికారి నారాయణ, ప్రిన్సిపాల్ రాజేష్,పట్టణ మండల నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### - ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలంలోని పూడూరు, రామకృష్ణాపూర్ గ్రామాల్లో వ్యవసాయ సహకారం పరపతి సంఘం ఆధ్వర్యంలో శనివారం కొడిమ్యాల, చెప్యాల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రారంభించారు. 2025-26 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాల్ కు గ్రేడ్ 'ఏ' రకానికి రూ. 2389 లుగా, సాధారణ రకానికి రూ.2369 లుగా మద్దతు ధరను ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు కనీస మద్దతు ధరను చెల్లించడం జరుగుతుందని



తెలిపారు.అలాగే రైతులు వరి ధాన్యాన్ని తేమశాతం 17 ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. జిల్లాకు వర్ష సూచన ఉన్నందున రైతులు, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్, సివిల్ సప్లై అధికారి జితేంద్ర ప్రసాద్, ఎమ్మార్వో, ఎంపిడివో, ఏ ఓ, ఆర్ ఐ, ప్యాక్స్ ఛైర్మెన్ రాజానర్సింగరావు,ప్యాక్స్ సంఘ డైరెక్టర్లు ఈరు శంకరయ్య, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఆనందం,పాదంశ్రీనివాస్ కనకట్ల రమేష్, మహంకాళి గంగరాజం, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, సివిల్ సప్లై ఫుడ్ ఇన్స్పెక్టర్ నరసింహస్వామి నాయకులు గుడి మల్లికార్జున్ రెడ్డి గోగురి మహిపాల్ రెడ్డి పిడుగు ప్రభాకర్ రెడ్డి చిలువేరి నారాయణ పర్లపెల్లి ప్రసాద్ , రైతులు తదితరులు పాల్గొన్నారు

## చొప్పదండి సహకార సంఘ నికర లాభం 3కోట్ల 41 లక్షలు

**సూర్య, చొప్పదండి**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి పాలకవర్గ సమావేశం సంఘ కార్యాలయంలో అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశంలో వన్ మెగా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు తీర్మానం చేశారు. అలాగే 2024 25



సంవత్సరానికి గాను సంఘం నికర లాభం మూడు కోట్ల 41 లక్షలు వచ్చిందని దీనికి కృషి చేసిన సిబ్బందికి, సంఘ సభ్యులు,రైతులందరూ తాము తీసుకున్న అప్పులు సకాలం లో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడుతున్నందు వల్లే లాభాలువచ్చాయన్నారు.పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ సంఘ సిబ్బందిని అభినందించారు. సంఘం ద్వారా ప్రస్తుత సీజన్లో మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కూడా సేకరించడం జరుగుతుందని మద్దతు ధర 2400.00 ఉందని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని సూచించారు ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ముద్ద మహేష్ గౌడ్ పాలకవర్గ సభ్యులు నాంపల్లి మల్లయ్య మంగళవారం మల్లారెడ్డి, దుర్గం పద్మ ,బండారి కొమురయ్య సత్తు నరసయ్య రేవల్లి బాలయ్య సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## విధి కుక్కల దాడులపై పిర్యాదు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని కుక్కల దాడులపై చర్యలు కోరుతు వివిధ ప్రజా సంఘల నాయకులు పురపాలక సంఘం అధికారులు,రాయికల్ పశు సంవర్ధక శాఖ అధికారులకు పిర్యాదు చెయ్యడం జరిగింది.వీధి కుక్కల పునరుత్పత్తి నివారణకు విజ్ఞప్తి జంతు జనన నియంత్రణ చట్టం 2001 ను అనుసరించి విధి కుక్కల నివారణ కు చర్యలు చేపట్టాలని,వీధి కుక్కల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోవడంతో పాటు ప్రజల పై కుక్కలు దాడులు చేస్తున్నాయనీ,అనేక సార్లు వీటి దాడులలో చిన్నారులు సైతం బలవుతున్నారు.తరుచుగా పలు కాలనిలో వీధికుక్కలు దాడుల ద్వార రోజు రోజు కు బాధితులు పెరుగుతున్నారనీ, ఇట్టి సమస్య పై అనేక సార్లు అధికారులకు విన్నపించిన స్పందన లేక పోవడం దారుణం అన్నారు.దీనిపై వెంటనే స్పందించి వీధికుక్కలు నివారణ కు పునరుత్పత్తి కాకుండ నివారించవలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కుర్మ మల్లారెడ్డి, సామల సతీష్, బొద్దుల శివ కుమార్, గొనె మహేష్ ,మాచర్ల మారుతి,చందా రమేష్ ,సింగని వరుణ్ చింతకుంట సాయికుమార్ ,వీరబత్తిని శ్రీధర్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి, కమాన్ పూర్ మండలా ల్లో నాగుల చవితి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించా రు. హిందూ మత విశ్వాసాల ప్రకారం ప్రతి ఏడాది కార్తీక మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే చవితి తిథి రోజున నాగుల చవితి వేడుకలు జరుపుకోవడం ఆనవా యితీగా వస్తోంది. మహిళలు ఉదయం నుండే రత్నాపూర్, సెంటినరీ కాలనీ, నాగేపల్లి, బేగంపేట, కల్వచెర్ల, రాజాపూర్, పన్నూర్, లద్నాపూర్, సుందిళ్ల, ముస్త్యాల ,గుండారం,పేరపల్లి, రొంపి కుంట, నాగారం, జూలపల్లి, పెంచికలపేట్ తదితర గ్రామాల్లో నాగ చవితి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ ఆది వరాహ స్వామి ప్రాంగణంలో గల నాగదేవతకు, జూలపల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద గల నాగులమ్మ దేవతలకు మహిళలు ఉదయం నుంచే భారీ ఎత్తున పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోశారు. అలాగే ఆయా గ్రామాల్లో మహిళలు పుట్టల వద్ద పసుపు కుంకుమ వేసి, పుట్టలో పాలు పోసి తమ కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని వేడుకున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి బిఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం పరామర్శించారు. ధర్మారం లో మాజీ ఉపసర్పంచ్ తండ్రి భూమయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కనగర్తి లో వంగపల్లి దేవయ్య తల్లి వంగపల్లి లక్ష్మీనర్సవ్వ, సుద్దాలలో దొబ్బల కాంతయ్య తల్లి , సుంకరి రమేష్ తల్లి, అలాగే అంగన్వాడి ఆయా దొబ్బల మరియమ్మ ఇటీవల మృతి చెందగా బాధితుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో ఛైర్మన్ రామ్మోహన్ రావు, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్ సీనియర్,నాయకులు, రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ లు వంశీకృష్ణ, గోపు పర్శరాములు,మాజీ ప్యాక్స్ వైస్ చైర్మన్ మహేష్,నాయకులు నాగుల రాజు, శ్రీనివాస్ గుప్తా, కొమ్ము ఎల్లయ్య గోపాల్ రావు, మాసం సుమన్, నాగరాజు, శివతేజ, బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైద్య అధికారుల సన్మాన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర ఆప్తాలమిక్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్లోని IMA హాల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ అధికారులైన మోతీలాల్ (JD), కళావతి (JD)ని సన్మానించారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, వైద్య సేవల విభాగంలో అధికారుల కృషి, నిబద్ధత ప్రశంసనీయమని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి సభ్యులు పర్వతగిరి ప్రసాద్, ప్రవీణ్, శివ, లింబాద్రి, రమేష్ ,కరీంనగర్ నుండి జక్కుల జగన్మోహన్, గద్దం ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక సింగరేణిలో గైర్హాజరు ఉద్యోగులపై క్రమశిక్షణ, కఠిన చర్యలు

## -క్రమశిక్షణ చర్యలు తీసుకునే పట్టికలపై సర్క్యులర్ జారీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఇక నుంచి విధులు నిర్వర్తించకుండా గైరాజరవుతున్న ఉద్యోగుల పై కఠినంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు ప్రత్యేక సర్క్యులర్ జారీ చేసింది. గతంలో జారీ చేసిన సర్క్యులర్లను పరిశీలించండి, వీటిలో ఉద్యోగుల హాజరు మెరుగుపరచడానికి అవసరమైన మార్గదర్శకాలను పునరుద్ధాటించారు. ఉద్యోగుల హాజరు తగ్గడం కంపెనీ ఉత్పత్తి ప్రణాళికలపై, లక్ష్యాల సాధన పై ప్రభావం చూపుతుంది. క్రమశిక్షణను మెరుగుపరచడం మరియు సంస్థలో క్రమశిక్షణను కొనసాగించడం చాలా అవసరం. క్రమం తప్పుగా హాజరు కాని ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం కోసం




**సూచనలు:**

1) మైన్స్/డిపార్ట్‌మెంట్ హెడ్ 16 మస్టర్స్ కంటే తక్కువ హాజరు ఉన్న అండర్‌గ్రౌండ్ ఉద్యోగులను,20 మస్టర్స్ కంటే తక్కువ హాజరు ఉన్న సర్ఫేస్ ఉద్యోగులను గుర్తించి, వారిని కౌన్సిలింగ్ చేయాలి. 2) 3 నెలల పాటు నిరంతరం కనీస మస్టర్స్ సాధించలేని ఉద్యోగులను ఏరియా స్థాయి కమిటీకి సూచించాలి. 3).ఏరియా స్థాయి కమిటీ ఉద్యోగులను,వారి కుటుంబ సభ్యులను కౌన్సిలింగ్ చేయాలి. 4). మైన్స్/డిపార్ట్‌మెంట్ హెడ్ ఉద్యోగుల పనితీరును పర్యవేక్షించి, వారిని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలి. 5) ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్ హెడ్, ఉద్యోగుల కుటుంబ సభ్యులకు హాజరు తగ్గడం వల్ల కలిగే ప్రభావాలను వివరించాలి. 6) పై చర్యల తర్వాత కూడా హాజరు మెరుగుపడకపోతే, కంపెనీ స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం చార్జ్ షీట్ జారీ చేయాలి. 7) క్రమశిక్షణ చర్యలు 3 నెలల లోపు పూర్తి చేయాలి. 8) 190/240 మస్టర్స్ కంటే తక్కువ హాజరు ఉన్న ఉద్యోగులపై కూడా చర్యలు తీసుకోవాలి. 9) కౌన్సెలింగ్ తర్వాత ఉద్యోగుల పనితీరును పర్యవేక్షించాలి. 10) ఏరియా జీఎం, పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమావేశాలు నిర్వహించి, క్రమశిక్షణ చర్యలపై సమీక్ష చేయాలి. 11) ఏరియా స్థాయిలో ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించకూడదు. 12) ఉద్యోగులు కనీసం 190/240 మస్టర్స్ సాధించాల్సిన అవసరం ఉందని వారికి అవగాహన కల్పించాలి. 14) 150 మస్టర్స్ కంటే తక్కువ హాజరు ఉన్న ఉద్యోగులను 15 జనవరి నాటికి గుర్తించాలి. 15) 31 జనవరి నాటికి ఛార్జ్ షీట్ జారీ చేయాలి. 16) 15 ఫిబ్రవరి నాటికి ఉద్యోగుల ప్రతినిధిని స్వీకరించాలి. 17) 15 మార్చి నాటికి విచారణ పూర్తి చేయాలి. 18) 30 ఏప్రిల్ నాటికి కౌన్సిలింగ్ పూర్తి చేయాలి. 19) ఫిబ్రవరి 1 నుంచి 30 ఏప్రిల్ వరకు 3 నెలల పాటు హాజరు పర్యవేక్షించాలి. 20) 30 మార్చి నాటికి షోకాజ్ నోటీసు జారీ చేయాలి. 21) 30 ఏప్రిల్ నాటికి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. పై సూచనలను పాటించమని, ఎటువంటి తప్పులు/పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్క్యులర్ జారీ చేశారు.

## సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ నూతన కమిటీ ఎన్నిక

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడటమే లక్ష్యంగా సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ స్వచ్ఛంద సేవ సంస్థ పనిచేస్తుందని సంస్థ నేషనల్ ప్రెసిడెంట్ అబ్దుల్ కరీం తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ సంస్థ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన నూతన కార్యవర్గాన్ని ప్రకటించి వారికి ఐడి కార్డులను,నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ చైర్మన్ అబ్దుల్ కరీం హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరికి అందేలా పనిచేస్తామని తెలిపారు. పోలీస్ స్టేషన్,ప్రభుత్వ సంస్థలలో ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ ప్రతినిధులు దగ్గరుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కరీం తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ బాధ్యులు లాల్ మహమ్మద్,అనుముల శ్రీకాంత్ రెడ్డి,పెద్దమల్ల శ్రావణ్ కుమార్, ఉడుగుల సురేందర్,పెంజర్ల సందీప్,సుద్దమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 5 మద్యం షాపులు...92 దరఖాస్తులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం 5 మద్యం షాపులకు 92 దరఖాస్తులు వచ్చాయి. పన్నూరు/చందనాపూర్ షాప్ నెం:61 కి 18 దరఖాస్తులు, రత్నాపూర్/కల్వచెర్ల/నాగేపల్లి/బేగంపేట/లద్నాపూర్ గ్రామాలకు షాప్ నెం:69 కి 20 దరఖాస్తులు, షాప్ నెం:70 కి 20 దరఖాస్తులు, షాప్ నెం:71 కి 17 దరఖాస్తులు, షాప్ నెం:72 కి 17 దరఖాస్తులు అందాయి. ఒక్కొక్క దరఖాస్తుకు రూ.3 లక్షల తిరిగిరాని ఫీజు చెల్లించారు. ఈ నెల 27వ తేదీన పెద్దపల్లి లోని స్వరూప గార్డెన్ లో డ్రా తీయనున్నారు.

## రైతులకు విత్తన స్వయం సమృద్ధి చేయడంపై అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలం లో గల రాజాపూర్, గుండారం గ్రామాల లో రైతులకు గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం పై అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్త, కూనారం వ్యవసాయ అధికారులు వరి రకాలపై క్షేత్ర ప్రదర్శన చేశారు. విత్తన ఉత్పత్తి క్షేత్రాలకు మెలకువలు అందించి వాటి ద్వారా ఉత్పత్తి అయినటువంటి విత్తనాలను తోటి రైతులకు ఇవ్వడం ద్వారా గ్రామాల్లో విత్తన స్వయం సమృద్ధి చేయడం, దీనికి గాను బెరుకుల ఏరివేత, ప్రస్తుతం పాటించవలసిన సస్యరక్షణ చర్యలపై తెలియచేసారు. అదే విధంగా రాజాపూర్ గ్రామంలో మాడిశెట్టి రమేష్ అనే రైతుకు కెఎన్ఎం 12510 వరి విత్తనాలను అందించడం జరిగిందని, అట్టి పైరు ప్రస్తుతం ఆరోగ్యంగా పంట కోతకు అనుకూలంగా ఉందని, ఇది బ్యాక్టీరియా ఎండాకు తెగుళ్ళ తట్టుకోవడం గమనించడం జరిగిందన్నారు. అదే విధంగా గుండారం గ్రామంలో గుర్రాల సతీష్ కి కెఎన్ఎం 16 38 వరి విత్తనాలను అందించడం జరిగిందని, అట్టి పైరు ప్రస్తుతం కోతకు సిద్ధంగా ఉందన్నారు. ఈ రెండు రకాలు కూడా మిగిలిన వారిపైర్లతో పోల్చుకున్నప్పుడు ఆరోగ్యకరంగా, ఆశ జనకంగా దిగుబడులు అందించే విధంగా ఉన్నాయని తెలిపారు. రైతులందరూ కూడా ఈ వరి పైరు అందించే దిగుబడులను గమనించి రానున్న రబీ, వానాకాలం ఇట్టి విత్తనాలను రైతులు సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా.బి.సతీష్ చంద్ర, సీనియర్ శాస్త్రవేత్త హెడ్ ఏ ఆర్ ఎస్ , కమాన్ పూర్ మండల వ్యవసాయ అధికారి జి.రామకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి అనూష, రైతులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో శనివారం నాగుల చవితి వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉపవాస దీక్షలతో నాగదేవత ఆలయాలకు వెళ్లి పంచామృతలతో అభిషేకం చేసి పూలతో అలంకరించారు. మహిళలు పుట్టల వద్దకు వెళ్లి పాలు పండ్లు చలిమిడి ముద్దులు, పాయసం నైవేద్యంగా సమర్పించారు. మహిళలు మంగళహారతులు పాడారు. అర్చక పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### -మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య

**సూర్య కోనరావుపేట,**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. కోనరావుపేట మండల పరిధిలోని ఐకేపీ, ప్యాక్స్ ఆధ్వర్యంలో పల్లిమక్త, ధర్మారం, రామన్నపేట ,మల్కపేట, మర్తనపేట, నాగారం గ్రామాల్లో ఐకేపీ, ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ వరలక్ష్మి తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎటువంటి దళారుల మోసపూరిత చర్యలకు లోనుకాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. రైతుల కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వం వారికి న్యాయమైన మద్దతు ధర చెల్లించేలా చర్యలు చేపట్టిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, తేమ శాతం, చెల్లింపులు పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడతాయని పేర్కొన్నారు. రైతులు సహకరించాలని, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా మార్కెట్ కమిటీకి తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఏపీఓ సరస్వతి, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, నాగభూషణం, నాయకులు కర్రోళ్ల భాస్కర్, ఇప్ప రాములు, కుంట శ్రీనివాస్ పాకాల వినయ్ గౌడ్, జగిడి బాపురెడ్డి, అతికం శ్రీనివాస్ గౌడ్,ఎదురుగట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి 77 కోట్లు మంజూరు

### - జేపీసీ చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్

**సూర్య గన్నేరువరం**

దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న బ్రిడ్జి నిర్మాణానికి CRIF కింద అధికారికంగా రూ.77 కోట్ల నిధులు కేటాయించబడినందుకు బ్రిడ్జి జేపీసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి, పర్యిషన్ మంజూరు చేయడంలో సహకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు బిఎంఎస్ కార్మిక సంఘం సమావేశం

### -డిప్యూటీ జనరల్ సెక్రటరీ పున్నమినేని వేణుగోపాల్ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ఆదివారం సమావేశం నిర్వహించడం జరుగుతుందని డిప్యూటీ జనరల్ సెక్రటరీ పున్నమినేని వేణుగోపాల్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆడిటర్ మందా రమాకాంత్, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి సారంగపాణి లు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను, నూతన ఏరియా కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున కాంట్రాక్టు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పదవికి బండి ప్రశాంత్ దీపక్ నామినేషన్

**సూర్య కరీంనగర్**



ది కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో డైరెక్టర్ పదవికి కర్ర రాజశేఖర్ ప్యానెల్ నుండి బండి ప్రశాంత్ దీపక్ తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 01-11-2025 (శనివారం) జరిగే ఎన్నికల్లో నాకు, మా ప్యానెల్ అభ్యర్థులకు మీ విలువైన ఓటుతో మద్దతు తెలపాలని కోరారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానించిన ఎమ్మెల్యే

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో శనివారం రోజున, ప్రెస్ క్లబ్ TUWJH 143 యూనియన్ మండల అధ్యక్షుడు చొక్కాల మహిపాల్ ను, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సన్మానం చేశారు. ఇటీవల జరిగిన ప్రెస్ క్లబ్ ఎలక్షన్స్ లలో ఏకగ్రీవంగా ఎన్నికయిన మహిపాల్ ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారి కొనుగోలు సెంటర్స్ ఓపెనింగ్ సందర్భంగా వచ్చిన ఎమ్మెల్యే,ప్రెస్ క్లబ్ ఎలక్షన్స్ జరిగిన విషయం తెలుసుకొని అధ్యక్షులు మహిపాల్ ను శాలువా తో సన్మానించారు . ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ సభ్యులు, నాయకులు, అధికారులు, రైతులు ఉన్నారు.

# అభివృద్ధిలో రాజీ పడేది లేదు...

## - ప్రజల కోసం పనిచేస్తా - జగిత్యాల్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య, రాయికల్**



అభివృద్ధిలో రాజీ పడేది లేదనీ,ప్రజల కోసం పనిచేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ మండలం కొత్తపేట శ్రీ రాజ రాజేశ్వర నాగలయం ట్రస్ట్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరై,జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు శ్రీ రాజరాజేశ్వర నాగలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ పాలకమండలి లో రాజకీయాలకు అతీతంగా ట్రస్ట్ సభ్యుల నియామకం చేయటం జరిగిందనీ, రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు.ఆలయ కళ్యాణ మండపానికి 10 లక్షలు మంజూరు చేయటం జరిగింది.ధ్యాన మందిరం ఏర్పాటుకు 10 లక్షలు మంజూరు చేయటం జరిగిందనీ,దాదాపు పూర్తి కావచ్చిందన్నారు.మన సంస్కృతి సంప్రదాయాలు ధర్మం మనమే రక్షించుకోవాలన్నారు.రాయికల్ మండల అభివృద్ధి నిరంతరం కృషి చేస్తాననీ,అన్ని ప్రభుత్వమే చేయలేదు దాతల సహకారం భక్తుల సహకారం తీసుకొని ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని నూతన ఆలయ ట్రస్ట్ సభ్యులకు సూచించారు.సహకరించిన దేవాదాయ మంత్రి కొండా సురేఖ, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు మాజీ మార్కెట్ చైర్మన్ గన్నె రాజిరెడ్డి,ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దసవేని రాములు యాదవ్,ట్రస్ట్ సభ్యులు సత్యనారాయణ రావు, పల్లపు వెంకట్,లచ్చన్న,ముక్కెర లక్ష్మీ, పోతేవేని సత్యనారాయణ, మాజీ సర్పంచ్లు రాజేశం, నర్సయ్య మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ మాజీ ఆలయ ఛైర్మన్ నరేష్ అర్చకులు రాజేశ్వర్ శర్మ, తాజా మాజీ సర్పంచ్లు ఎంపిటిసి లు గ్రామ మండల నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ మన నిత్య జీవితముతో ముడిపడి ఉంది

## - రిటైర్డ్ ఎస్. ఆర్. ఆర్. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి

**సూర్య, కరీంనగర్ టౌన్**




శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కెమిస్ట్రీ వారోత్సవాల సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.ప్రథమ బహుమతి మడికొండ వెంకటేష్, ద్వితీయ బహుమతి పెంట్యూర్ రామ్ చరణ్, తృతీయ బహుమతి గుంజి వైష్ణవి లకు కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, రిటైర్డ్ ఎస్. ఆర్. ఆర్. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వారు సందేశం ఇస్తూ సైన్స్ మన నిత్య జీవితముతో ముడిపడి ఉందని, జీవితంలో రాణించాలంటే ప్రశ్నించడం నేర్చుకోవాలని అన్నారు. మన ఉజ్వల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుందని, ఇష్టపడి చదివితే సులభంగా విజ్ఞానాన్ని పొంది, ఆశించిన ఫలితాలను సాధించవచ్చని తెలిపారు. రసాయనశాస్త్రం పరమాణువు, అణువుల్లో అద్భుతమైన రహస్యాలు దాగున్నాయని,వాటిని శోధించి అధ్యయనం చేస్తే మంచి వైజ్ఞానిక పరిజ్ఞానం పొందగలుగుతారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, మేచినేని దేవేందర్ రావు, చిపిరిశెట్టి సత్యనారాయణ, ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులను డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గట్టు శ్రీనివాస్,రాపర్తి శ్రీనివాస్,కొత్తూరి ముకుందం, గోలి పూర్ణచందర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయాళ్, అప్పిడి వకులాదేవి తదితరులు అభినందనలు తెలియజేశారు.

# గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

## - విద్యార్థులకు చట్టంపై అవగాహన - సామాజిక బాధ్యత తెలుస్తుంది


**సూర్య, గంగాధర**

విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చట్టంపై అవగాహన సామాజిక బాధ్యత తెలుస్తుందని పోలీసులు విద్యార్థులతో అన్నారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం గంగాధర మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్‌లో ""ఓపెన్ హౌస్ "కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, మహాత్మా గాంధీ జ్యోతి బాపులే గురుకుల బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని, పోలీసులు వారికి రెస్పాన్స్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, లాకప్, కోర్టు రూమ్, కంప్యూటర్ రూమ్, క్రైమ్ ఫైల్స్‌ను చూపించినట్లు తెలిపారు. పోలీసుల విధులు, అధికారాలు, ఇతర అంశాల గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు. విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను సందర్శించి, చట్ట వ్యవస్థ పట్ల, ప్రజలకు అందించే సేవలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. విద్యార్థులకు స్టేషన్‌లోని విభాగాలపై పరిచయం చేశారు. వివిధ విభాగం ప్రజల సేవ కోసం ఎలా పనిచేస్తుందో విద్యార్థులు ప్రత్యక్షంగా గమనించారు.ప్రతి విభాగం పరిశీలన హెల్ప్ డెస్క్ వద్ద ప్రజల ఫిర్యాదులు నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించే విధానాన్ని వివరించారు.ఉమెన్ హెల్ప్ డెస్క్‌లో మహిళా సిబ్బంది మహిళలపై జరుగుతున్న వేధింపులు, గృహహింసలపై ఫిర్యాదులను స్వీకరించి తక్షణ చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈకార్యక్రమంలో ఏ ఎస్సై లచ్చయ్య, మల్లేశం, హెడ్ కానిస్టేబుళ్లు మొగిలయ్య, భూమయ్య, శంకర్ రెడ్డిఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



### మా కూతురు పెళ్లికి రావాలని కేటీఆర్‌కు ఆహ్వానం

**సూర్య, గంభీరావుపేట**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్‌ను గంభీరావుపేట బీఆర్ఎస్ నాయకులు శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. గంభీరావుపేట మండలం ముస్తఫానగర్‌కు బిఆర్ఎస్ నాయకుడు బంద రమేష్ కూతురు వివాహం ఈ నెల 30న ఉన్నందున తన కూతురు వివాహానికి రావాల్సిందిగా కేటీఆర్‌కు వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో న్యాప్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్,నాయకులు కమ్మరి రాజారాం నర్సింలు దేవేందర్ నర్సింగారావు శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

### శ్రీ వర్షిత కుటుంబానికి ప్రణవ్ బాబు పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల వంగర గురుకుల బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతూ పాఠశాల గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత కుటుంబాన్ని శనివారం రాత్రి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు సందర్శించి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కష్ట సమయంలో మనోధైర్యాన్ని కోల్పోవద్దని, ఇప్పటికే పూర్తి స్థాయిలో విచారణకు ఆదేశించామని,దాని ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అడవి పందులు కోతుల బెడద...

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు
- వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు భూక్య తండా పలు గ్రామాల్లో ఐకెపి సెంటర్ నిర్వాహకులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ఐకెపి సెంటర్లో ధాన్యం కుప్పలు పేరుకు పోయాయి. ఇది ఇలా ఉంటే దాన్ని కుప్పల వద్ద అడవి పందులు మరియు కోతుల బెడదతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐకెపి సెంటర్ నిర్వాహకులు వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కాపలాదారులను ఏర్పాటు చేయాలి ధాన్యం కొనుగోలు ప్రారంభించి వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

### నేడే శ్రీనివాసుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



పేగు బంధం కాదు పేరు బంధంతో రేపు కరీంనగర్‌లో తలపెట్టిన శ్రీనివాసుల ద్వితీయ వార్షికోత్సవ సభకు జిల్లాలోని శ్రీనివాస్ నామధేయం కలిగిన వారంతా తరలిరావాలని శ్రీనివాసుల సేవాసమితి పిలుపునిచ్చింది.సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసుల సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీనివాస్ నామదేయమ్ కలిగిన వారందరినీ ఒక్కచోట చేర్చే అద్భుతమైన ఘట్టానికి తెరలేపినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా శ్రీనివాస్ పేరు కలిగిన వారందరినీ నేడు కరీంనగర్‌లో ఒక్కచోట చేర్చే కార్యక్రమమే శ్రీనివాసుల ఆత్మీయ సమ్మేళనం అని అన్నారు. నేడు ఉదయం కరీంనగర్ లో జరిగే శ్రీనివాసుల ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్క శ్రీనివాస్ విధిగా హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోక్కి శ్రీనివాస్,కామారపు శ్రీనివాస్, మోర శ్రీనివాస్,నాగుల శ్రీనివాస్,దాసరి శ్రీనివాస్, బొద్దుల శ్రీనివాస్,మాదాసు శ్రీనివాస్,కుసుమ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం వెంటనే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చింతకుంట సాగర్

**సూర్య, చందుర్తి**



వరి కోతలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్న ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం సోచనీయం అని చందుర్తి మండల బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చింతకుంట సాగర్ అన్నారు.అకాల వర్షాలు కురుస్తూ రైతులు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని రైతుల పక్షపాతి అని చెప్పుకునే ఈ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని ఇకనైనా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తడిచిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని పత్రిక ముఖంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

### జాగృతిలో మనకొండూర్ బిసి నాయకుల చేరిక

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మనకొండూర్ మండల బిసి నాయకులు వంగల లింగాచారి ఆధ్వర్యంలో విడవు ఉగేందర్, బానాల కుమారస్వామి, వెల్ది రాజశేఖర్, వంగల కుమారస్వామి,జాగృతిలో చేరడం జరిగింది. వారికి జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ వారికి జాగృతి కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా బిసిలను ఐక్యం చేయడంలో కవితక్క కీలకంగా పనిచేస్తున్నారని రెండు జాతీయ పార్టీలు బిసిలకు మోసం చేసినవే నల్లబై రెండు శాతం రిజర్వేషన్ అమలు చేయడం ఈ ప్రభుత్వానికి ఇష్టం లేదు బిసిలకు ఈ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలు గ్రహించారు ఈ ప్రభుత్వం బిల్లు తెచ్చింది, ఆర్డినెన్స్ ఇచ్చింది,జీవో చేసింది కాంగ్రెస్ పార్టీ నాయకులతో కోర్టులో కేసులు కూడ వేయించిన విధానం ప్రజలు గమనిస్తున్నారు. ప్రభుత్వ విధానాన్ని కాంగ్రెస్ మోసాన్ని తెలంగాణ జాగృతి ఊరూరా తిరిగి ప్రచారం చేస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, జిల్లా నాయకులు గాలిపల్లి రత్నాకర్, అప్పర్ల మంజు భార్గవి, గర్షకుర్తి విద్యాసాగర్ పాల్గొన్నారు.

# పిఆర్సీని వెంటనే అమలు చేయాలి

**- బడుల తనిఖీల పేరిట ఉపాధ్యాయులతో కమిటీలు వేయడం సబబు కాదు - టీపీటిఎఫ్ డిమాండ్**

**సూర్య కరీంనగర్**

టి పి టి ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు జంకె రామచంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జంకెరామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ఉపాధ్యాయుల కొరతతో బడలలో బోధనకు ఆటంకం కలుగుతుండగా అనేకమంది ఉపాధ్యాయులను పాఠశాలల తనిఖీల పేరిట కమిటీలుగా ఏర్పరచి బయటకు పంపడం వల్ల ఆయా పాఠశాలల్లో బోధనకు ఆటంకం కలుగుతుందనీ, అందుకే వెంటనే ఉపాధ్యాయుల చేత తనిఖీ చేయించే కార్యక్రమాన్ని మానుకోవాలని, ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేసి నింపావల్సి ఒదిగా కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్య మాట్లాడుతూ మండల విద్యాధికారుల పోస్టులు, ఉపవిద్యాధికారపోస్టులు, అర్హులైన వారికి జె.ఎల్ .గా పదోన్నతులు మొదలగు వివిధ రకాల పోస్టులు నింపాలనీ అలాగే ఉపాధ్యాయులకు రావలసిన వివిధ రకాల జిపిఎఫ్, తదితర పెండింగ్లో ఉన్న బకాయిలన్నీ తక్షణమే చెల్లించాలని పేర్కొన్నారు.



రాష్ట్ర కౌన్సిలర్ అర్కాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్లకు , 2010కి ముందు నియామకమైన వారందరికీ టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఆ దిశలో విద్యా హక్కు చట్టం లోని 23 (2) ను సవరించి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. సీనియర్ రాష్ట్ర నాయకులు కొలుగూరి కిషన్ రావు మాట్లాడుతూ రిటైర్మెంట్ పొందిన ఉపాధ్యాయ ఉద్యోగులకు వారికి రావలసిన బెనిఫిట్స్ సత్వరము చెల్లించాలని, పెండింగ్ బిల్లులను మంజూరు చేసి అకౌంట్స్ లో వెంటనే వేయాలని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న 5 డి. ఎలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, 2023 జూలై నుంచి అమలు కావాల్సిన పి ఆర్ సి వెంటనే అమలు చేయాలని రాష్ట్ర కౌన్సిలర్ అర్కాల శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే అడుగడుగునా రిపోర్టులు, పలు రకాల మీటింగులు, రకరకాల సమావేశాలు పెట్టి బోధనకు ఆటంకం కలిగించవద్దని కోరారు.. ఉపాధ్యాయులను బోధనపైనే దృష్టి సారించే విధంగా చక్కటి వాతావరణం కల్పించాలని వెంటనే సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ఇట్టి సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జంకె రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్య, రాష్ట్ర కౌన్సిలర్స్ అర్కాల శ్రీనివాస్, కొలుగూరి కిషన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయరావు, జిల్లా కార్యదర్శి నాగుల శ్రీనివాస్ పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగలలచంద్రశేఖర్ , సీనియర్ నాయకులు ఎన్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరిలో విత్తనోత్పత్తి పట్ల రైతులకు అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో వరిలో విత్తనోత్పత్తి పట్ల రైతులకు రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఏ. శ్రీనివాస్ అవగాహన కల్పించారు. చిరు సంచుల క్షేత్ర పరిశీలనలో భాగం గా ఈ వానాకాలం జూన్ మొదటి వారంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన వరి రకాల ( కె.ఎన్.ఎమ్ 12510,కె.ఎన్.ఎమ్ 12368,కె.ఎన్.ఎమ్ 7715, కె.ఎన్.ఎమ్ 12472, కె.ఎన్.ఎమ్ 13555) విత్తనాలను గ్రామం లోని అభ్యుదయ రైతుకు కృషి విజ్ఞన కేంద్రం, రామగిరి ఖిల్లా వారు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులు ప్రతి సీజన్ లో విత్తనాన్ని కొనకుండా వరి రకాన్ని అభివృద్ధి చేసుకొని విత్తనాలుగా వాడుకుంటే, విత్తన పెట్టుబడి మిగలడమే కాకుండ అధిక దిగుబడులు పొందవచ్చుని తెలిపారు. మన జిల్లా లో వరి ప్రధానమైన పంట, ఈ ఏడు వరి పంటల కు తెగుళ్ల విస్తృతంగా వ్యాప్తి చెందాయి అని, వరి పంట ఈని గొలుసులు బయటకు వచ్చాక గింజ గట్టి పడకుండా తాలుపో యి తెల్లగా నిలబడిపోతుందని, ఆకులు ఎర్రబారుతు న్నాయని అన్నారు. అనంతరం గ్రామం లోని పత్తి పంటలను పరిశీలిం చడం జరిగిందని, గత కొన్ని రోజులగా కురిసిన వర్షాలు వలన అధిక శాతం పొలాలు గూడ జారటం మరియు గులాబీ రంగు పురుగు ఉధృతి గమనించడం జరిగిందని తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి తెలిపారు.

## కరీంనగర్ ట్రాఫిక్ పోలీసుల వల

**-120 పెండింగ్ చలాన్లు,**
**- రూ. 29,560 బకాయి ఉన్న బైక్ సీజ్**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వాహనదారులపై కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. శనివారం సాయంత్రం కమాన్ ప్రాంతంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీగా జరిమానాలు బకాయి ఉన్న ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.కరీంనగర్, గణేష్ నగర్కు చెందిన కట్కోజువాల కిరణ్ కుమార్ అనే వ్యక్తి నడుపుతున్న హెూండా షైన్ (TS22 7090) బైక్ను తనిఖీ చేయగా, ఆ వాహనంపై ఏకంగా 120 ట్రాఫిక్ ఉల్లంఘనల పెండింగ్ చలాన్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ చలాన్లకు సంబంధించి మొత్తం రూ. 29,560 జరిమానా బకాయి ఉన్నట్లు వెల్లడైంది.వాహన యజమాని కిరణ్ కుమార్ రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్న సమయంలో తనిఖీలో పట్టుబడినట్లు ఇన్స్పెక్టర్ కుమారస్వామి తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించినందుకు మరియు భారీ మొత్తంలో జరిమానాలు బకాయి ఉన్నందున, ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల కోసం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ కుమారస్వామి వెల్లడించారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన కనుకం వంశీ

**సూర్య రామడుగు**



రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర దళిత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది కనుకం వంశీ శనివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్ పర్సన్ భక్కి వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటయ్య వంశీని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు ఆశించాలని ఆకాంక్షించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి బిఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం పరామర్శించారు. ధర్మారం లో మాజీ ఉపసర్పంచ్ పొన్నం పర్శరాములు గౌడ్ తండ్రి భూమయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కనగర్తి లో వంగపల్లి దేవయ్య తల్లి వంగపల్లి లక్ష్మీనర్సవ్వ, సుద్దాలలో దొబ్బల కాంతయ్య తల్లి , సుంకరి రమేష్ తల్లి, అలాగే అంగన్వాడి ఆయా దొబ్బల మరియమ్మ ఇటీవల మృతి చెందగా బాధితుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్ సీనియర్,నాయకులు, రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ లు వంశీకృష్ణ, గోపు పర్శరాములు,మాజీ ప్యాక్స్ వైస్ చైర్మన్ మహేష్,నాయకులు నాగుల రాజు, శ్రీనివాస్ గుప్తా, కొమ్ము ఎల్లయ్య గోపాల్ రావు, మాసం సుమన్, నాగరాజు, శివతేజ, బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన నాణ్యమైన విత్తనం క్షేత్ర దినోత్సవం

**సూర్య రామడుగు.**



రైతు స్థాయిలో విత్తనోత్పత్తిని ప్రోత్సహించలని సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు, పరిశోధనా కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాన్ని గ్రామగ్రామాన నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమం ద్వారా సరఫరా చేశారు.. ఈ కార్యక్రమంలో 25 న రామడుగు మండలందేశరాజుపల్లి గ్రామంలో వరి (JGL – 24423) పొలంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి అనే రైతు వారి అనుభవాన్ని JGL–24423 రకం లో విత్తనోత్పత్తి గురించి వారు తీసుకున్న జాగ్రత్తలను తోటి రైతులకు వివరించారు. పిమ్మట వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త డా.బి. రాంప్రసాద్ గారు మాట్లాడుతూ రైతు స్థాయిలో లో విత్తనోత్పత్తి వల్ల కలిగే ప్రయోజనాలు వరిలో పురుగుల తెగుళ్ళ యాజమాన్యం గురించి వివరించారు. తరువాత శాస్త్రవేత్తలు డా. జి. ఉషారాణి ఉమారాణి మాట్లాడుతూ విత్తనోత్పత్తి క్షేత్రాల్లో బెరుకుల తీసివేత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి త్రివేదిక గారు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ రమేష్ గ్రామానికి చెందిన ఇతర రైతులు పాల్గొని వారు స్వయంగా ఉత్పత్తి చేసిన ఇదే విత్తనాన్ని రానున్న పంట కాలానికి వినియోగిస్తామని వారి సుముఖతను తెలియజేసారు.

## దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో... విరక్తి

**- శంకరపట్నంలో వృద్ధుడు ఆత్మహత్య**

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలోని ఎరడపల్లి గ్రామంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 67 ఏళ్ల వృద్ధుడు కనకం రాజయ్య జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... కనకం రాజయ్య (అంకూస్ కుమారుడు) కొంతకాలంగా వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సమస్యల నివారణ కోసం పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నా ఎటువంటి ఫలితం లేకపోవడంతో ఆయన తీవ్రమైన నిరాశకు గురయ్యారు. ఈ విరక్తితోనే శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసి, రేకుల షెడ్డులోని ఇనుప పైపుకు చీరతో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు.ఈ దుర్ఘటన పై మృతుడి కుమారుడు కనకం సంపత్ ఫిర్యాదు మేరకు కేశవపట్నం ఎస్ఐ బి. సంపత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ అకాల మరణం పై ఎరడపల్లి గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## అమరవీరుల వారోత్సవాల సందర్భంగా 20 కి.మీ సైకిల్ ర్యాలీ

**- కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో 20 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ ర్యాలీకి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద జెండా ఊపి ప్రారంభం చేశారు.ర్యాలీ బస్టాండ్, ప్రతిమ మల్టీ ప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, శివ థియే టర్ సర్కిల్, ఎలక్ట్రిసిటీ కార్యాలయం, కోర్ట్ చౌరస్తా, గాంధీ చౌరస్తా, కమాన్ చౌరస్తా మార్గంగా ప్రయా ణించి తిరిగి పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసి ంది.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లు వెంకటరమణ, భీంరావు, ఏసిపి లు వెంకటస్వామి, విజయకుమా ర్, యాదగిరిస్వామి, మాధవి, ఇన్స్పెక్టర్లు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, రన్నర్స్ , సైక్లిస్ట్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ మహేష్పాసుల, డాక్టర్ అజయ్ ఖండాల, డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ అక్టోబర్ 31 వరకు వివిధ కార్యక్రమా లతో అమరవీరుల వారోత్సవాలను కొనసాగిం చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# కాషాయం జెండా తొలగింపుపై బీజేపీ ఆగ్రహం

**- తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీ, బాధ్యుడిపై చర్య తీసుకోవాలని డిమాండ్**



**సూర్యకోనరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని నాగారంలో పంచాయతీ కార్యదర్శి కాషాయం జెండాను తొలగించిన ఘటనపై భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనరావుపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ ఎంపీడీవోలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ సాంప్రదాయానికి ప్రతీకగా ఉన్న కాషాయం జెండాను తొలగించడం మతాభిమానులను అవమానపరిచే చర్య అని అన్నారు. ఆ పంచాయతీ కార్యదర్శిని వెంటనే విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. హిందూ ఆత్మగౌరవం కోసం పార్టీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు తీగల జయశ్రీ,మాజీ మండల అధ్యక్షుడు అసరి దేవరాజు, మాజీ వైస్ ఎంపిపి తీగల రవీందర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి బైరిగోని సురేష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం,మండల ఉపాధ్యక్షులు చింతల పరుశరాములు, ఎల్లా రాంరెడ్డి, చీకటి మధు, కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలందర్, బొల్లారం తిరుపతి, ముష్ణం శ్రీనివాస్, దుర్గం తిరుపతి, చల్ల జితేందర్ రెడ్డి, కాడర్ల వికాస్, గుండ శ్రీకాంత్, పొన్నం మహేష్, జెట్టి విజయ్, బొంగు రవి, బరకం రమేష్, వీరవేణి తిరుపతి, తాళ్ళపెల్లి శేఖర్, మనోజ్ తిరుపతి, గుంటి పర్శరాములు, పిల్లి వెంకటేష్,దుర్ల శంకర్,అంకం పల్లి శంకర్, బుర్ర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని' వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

**సూర్య-గోదావరిఖని**

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఇక్కడి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసులు ఉపయోగిస్తున్న అధునాతన టెక్నాలజీ, పౌరులకు అందిస్తున్న సేవలు, డయల్ 100, షీ టీం, సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, విహెచ్ఎఫ్ సెట్, టెలికాన్ఫరెన్స్, ఆన్ లైన్ ఎఫ్ఐఆర్, పార్టు మ్యాప్, ఆయుధాలు భద్రపరచు రూమ్, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ విషయాలను ఎస్ఐ లింగంపల్లి భూమేష్ వివరించారు. మైనర్లు ఎట్టి పరిస్థితిలో డ్రైవింగ్ చేయవద్దని, మోటర్ వాహనాల చట్టాల గురించి, వివిధ రకాల బందోబస్తు గురించి, సమాజంలో పోలీసుల పాత్ర, కర్తవ్యాలపై విద్యార్థులకు సమాచారం అందిస్తూ,



నేర నివారణలో పోలీసుల పాత్రను వివరించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేరస్తులను ఫింగర్ ప్రింట్ విధానం ద్వారా గుర్తుపట్టే టెక్నాలజీ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై అవగాహన కల్పించారు. ఏదైనా నేరం జరిగినప్పుడు వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందించాలని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఏదైనా సమస్యతో వచ్చే బాధితులకు కార్పొరేట్ స్థాయిలో భరోసా, నమ్మకం కలిగే విధంగా పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి బాధితుల సమస్య తెలుసుకొని వారు చెప్పిన సమస్యను తెలుసుకొని వారిని పై అధికారులను కలిపించడం త్వరితగతికన సమస్య పరిష్కారానికి చట్టపరిధిలో చూడడం జరుగుతుందని చెప్పారు. అదేవిదంగా ఈ కార్యక్రమం వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు ఇంటికి వెళ్లగా తమ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు, బంధువులకు, చుట్టుపక్కల వారికి ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలని పోలీసులు ఎప్పుడు ప్రజల రక్షణ కోసమే ఉన్నారని వారికీ చెప్పాలని సూచించారు. చదువు ఒక్కటే విద్యార్థుల జీవితాలను మారుస్తుందని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని ఎస్సై భూమేష్ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు.

## ఎమ్మెల్యేకు కొలిమికుంటలో ఘన సన్మానం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామం నుండి సైనిక్ స్కూల్ మీదుగా మల్లన్నపల్లె మల్లన్న గుట్ట వరకు 3.30 కోట్ల రూపాయల నిధులతో బిటి రోడ్డు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కొలిమికుంట గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కొలిమికుంట లో ఎమ్మెల్యేను శాలువ, పూల మొక్కతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం టి పి సి సి బిసి సెల్ మాజీ కో ఆర్డినేటర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ నేరుమట్ల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సత్తు శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ఆకుల సురేష్, పోగుల రమేష్ నాయకుల ఏగోళ్లపు రాజు గౌడ్, చొక్కల్ల లక్మన్ తోట రాజన్న, సత్తు మోహన్, తుమ్మ ప్రశాంత్,గుడాల శ్రీనివాస్, పెరుమండ్ల వెంకట్రాజం పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా నుంచి టీఆర్పీ పార్టీలో చేరికలు

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా నుండి వివిధ పార్టీల నాయకులను హైదరాబాద్ టీఆర్పీ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా ఆధ్వర్యంలో చేరికలు నిర్వహించారు. నూతన సబ్యులకు కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. అనంతరం నూతన సభ్యులతో మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యాధికారం సాదించుకోవడం టీఆర్పీ పార్టీ తోనే సాధ్యమైతుందని తెలిపారు. టీఆర్పీ పార్టీ కరీంనగర్ జిల్లాలో గ్రామ వ్యాప్తంగా బలపడేటట్టు అందరూ కలిసి కృషి చేయాలని సూచన చేశారు. మనమెంతో మనకంత అనే నినాదంతో ప్రజా క్షేత్రంలోకి వెళ్లి అగ్రవర్ణాల దోపిడీని అరికట్టాలని అందుకుగాను మీరంతా పార్టీ సైనికులై కష్టపడాలి తెలిపారు. పార్టీలో చేరిన నూతన సభ్యులు ఆర్షన్ బిల్ అలీ (చోటు), మొహమ్మద్ వాజిద్, జడగల శ్రీనివాస్, మాటూరి శ్రీనివాస్, షేక్ చంద్ పాషా, మహబూబ్ అలీ పాల్గొన్నారు.

## దివ్యాంగులు, వయో వృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాలు

**- జిల్లా సంక్షేమ అధికారి యం. సరస్వతి**

**సూర్య కరీంనగర్**

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాద్, ALIMCO వారి సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయో వృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాలు నిర్వహించబడను న్నాయినీ జిల్లా సంక్షేమ అధికారి యం. సర స్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక శిబిరాలు తేది 28.10.20 25న మానకొం దూర్ మండలం ఎంపిడిఓ, ఎంపిపి కార్యాలయంలో తేది 29.10.2025న సిడిపిఓ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో, అలాగే తేది 30.10.2025న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం,కరీంనగర్‌లో ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించబడును. ఈ శిబి రాలలో దివ్యాంగులు, వయో వృద్ధులకు బ్యాటరీతో పనిచేసే మోటరైజ్డ్ ట్రైసికిళ్ళు (BOMTs), చేతితో నడిపే ట్రైసికిళ్ళు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, వాకర్లు మొదలైన సహాయ ఉపకరణాల కోసం ఎంపిక చేయబడును. గత 5 సంవత్సరాలలో బ్యాటరీ ట్రైసైకిళ్లు మరియు 4 సంవత్సరాలలో ఇతర ఉపకరణాలు పొందిన వారు ఈ శిబిరాలకు అర్హులు కారని తెలియ జేయబడింది. అర్హత గల దివ్యాంగులు, వయో వృద్ధులు UDID కార్డు, వికలాంగుల ధ్రువపత్రం, క్రొత్త ఆదాయ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలుతో నిర్ణీత తేదీలలో హజరుకావలసిందిగా తెలిపారు.

## రాజన్న క్షేత్రంలో సామూహిక కార్తీక దీపోత్సవ ప్రారంభం

**సూర్య, వేములవాడ**



వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు నవంబర్ 20వ తేదీ వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. రాజన్న దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు.

## ఎస్.బి.ఐ బోర్డును చుట్టుముట్టిన తీగల తొలగింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సూర్య ఎఫెక్ట్

సెంటినరీ కాలనీలోని ఎస్.బి.ఐ బోర్డును చుట్టుముట్టిన తీగలను తొలగించారు. ఈ నెల 20వ తేదీన చెట్ల తీగ....స్వాగత తోరణమా... అనే కథనం ప్రచురించడం జరిగింది. దీనికి స్పందించిన నూతన బ్యాంకు మేనేజర్ రాజారామ్ వీటిని తొలగించేలా చర్యలు చేపట్టారు. స్థానికులు హర్షం వెళ్లబుచ్చారు.

## ఇంఛార్జి కలెక్టర్‌కు ఈఓ రమాదేవి శుభాకాంక్షలు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి కలెక్టర్‌గా అదనపు భాద్యతలు స్వీకరించిన గరీమా అగ్రవాల్‌ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్‌ను ఈఓ మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, రాజన్న ప్రసాదం అందజేసారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని ఈఓ జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు వివరించారు.

## చాయ్ హెూటల్‌లో చల్మెడ సరదా!

**- చాయ్‌తో సరదాగా చల్మెడ, నవ్వులు**

**- మధ్యాహ్నం స్పెషల్!"**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారంలో మాజీ ఉప సర్పంచ్ పొన్నం పర్శరా ములు తండ్రి ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అనంతరం కొంతమంది స్థానికులతో కలిసి తిరుపతి చాయ్ హెూటల్‌లో చల్మెడ చాయ్ సరదా. కప్పు చాయ్ చేతిలో, నవ్వులు, చిలిపి మాటలతో హెూటల్ హాస్యాస్పదం గా మారింది. చిన్న సంఘటనలు, రోజువారీ జీవితం, గ్రామీణ సమస్యలపై చర్చలు హాస్యంతో సాగాయి. ఒకరు నవ్వుతూ...ఇది కేవలం చాయ్ కప్పు చరిత్ర కాదు, మధుర జ్ఞాపకం అనిచల్మెడ లక్ష్మి నరసింహారావు అన్నారు. వృద్ధులు, యువతీ యువకులు అందరూ చాయ్ తాగుతూ చర్చల్లో పాల్గొన్నారు. ప్రతి మాటలో స్నేహం, ప్రతి నవ్వులో ఆనందం స్పష్టంగా కనిపించింది. చిన్న చాయ్, పెద్ద నవ్వులు, సరదా చర్చలు – ఈ మధ్యాహ్నం అందరికి స్మృతిగా, ఆనందంగా మిగిలింది.

